

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 285 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 21 ఫిబ్రవరి 2026 | వెల : 4/-



## విలేకరులు కావలెను


సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


# బీఆర్ఎస్ వ్యూహం ఏంటి?

- రాజ్యసభ ఎన్నికల బరిలో నిలుస్తారా? లేదా?
- ఆసక్తికరంగా రాజకీయ సమీకరణాలు
- పార్టీ అభ్యర్థిని బరిలో నిలుపుతారా లేదా అనే విషయంపై ఉత్కంఠ
- రాజ్యసభ ఎన్నికల్లో పార్టీలు విప్ జారీ చేసే అధికారం
- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పష్టమైన వైఖరి తెలిసే అవకాశం




హైదరాబాద్

రాజ్యసభ సభ్యుల ఎన్నిక విషయంలో బీఆర్ఎస్ ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. పార్టీ తరఫున అసలు అభ్యర్థిని బరిలో నిలుపుతారా లేదా అన్నది తేలాల్సి ఉంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో స్పష్టమైన వైఖరి తెలిసే అవకాశం ఉన్న తరుణంలో బీఆర్ఎస్ వ్యూహం ఎలా ఉంటుందన్నది చర్చనీయాంశమైంది. రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల ప్రకటన విడుదలైంది. తెలంగాణ నుంచి రెండు స్థానాలకు ఎన్నిక కోసం ఈ నెల 26న నోటిఫికేషన్ వెలువడనుంది. వచ్చే నెల 6న పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎలాంటి వ్యూహం అవలంభిస్తుందన్నది చర్చనీయాంశమైంది. శాసనసభలో గులాబీ పార్టీకి అధికారికంగా 37 మంది శాసన సభ్యులు ఉండగా, అందులో 10 మంది కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. అయితే పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌కు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవలి పురపాలక ఎన్నికల్లో బీఆర్?ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పని చేశారు. ఆయన నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలను బీఆర్ఎస్సే కైవసం చేసుకుంది.

**ఫిరాయింపు ఎమ్మెల్యేల ఓట్లు మరింత కీలకం**

అసెంబ్లీలోని 119 మంది ఓటు హక్కు వినియోగించుకుంటే రానున్న రాజ్యసభ ఎన్నికల్లో కోటా 40.66 అవుతుంది. అంటే ఒక్కో సీటు గెలుచుకునేందుకు 41 ఓట్లు అవసరం పడుతుంది. రెండు స్థానాలకు 82 మంది బలం కావాల్సి ఉంటుంది. రాజకీయ సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని - మిగతా3లో

# జీఎస్టీ కౌన్సిల్ తరహాలో ఏఐ కౌన్సిల్



- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఏఐ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్య
- హైదరాబాద్‌లో ఏఐ రంగంలో పెట్టుబడి పెట్టాలని పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి
- యువతను ఏఐ-ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలి
- స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలి

హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఆర్టిఫిషియల్ (కృత్రిమ మేధ) ఇంటెలిజెన్స్ మంత్రిత్వ శాఖ అవసరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలు పర్యవేక్షించేందుకు జాతీయ ఏఐ వార్ రూమ్ ఉండాలని ప్రతిపాదించిన సీఎం కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లోనే నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సీఎం అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే ఏఐ స్టార్టప్ విలేజ్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రపంచమంతటినీ ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ - మిగతా3లో



## చైనా, బంగ్లాలకు భారత్ చెక్

- 'చికెన్ నెక్' సమీపంలో ట్విన్ ట్యూబ్ అండర్ వాటర్ రోడ్
- రైల్ టన్నెల్- దేశంలోనే తొలిసారిగా నిర్మాణం
- భారత్ తొలి అండర్ వాటర్ రోడ్
- రైల్ టన్నెల్-36 కిలోమీటర్లలో 15.79 కిలోమీటర్లు బ్రహ్మపుత్ర నది అడుగునే
- రూ.18,662 కోట్లతో నిర్మాణానికి ప్రణాళికలు
- పచ్చజెండా ఊపిన కేంద్ర కేబినెట్

## గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు

- గురుకుల విద్యార్థుల సంక్షేమంపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..
- డిటైల్డ్ ఎంక్వైరీ క్యాలెండర్ సిద్ధం చేయాలి
- జిల్లా షెడ్యూల్ ప్రకారం.. తనిఖీలు నిర్వహించాలి
- అధికారులు తీసుకున్న చర్యల వివరాలు వెంటనే తెలియజేయాలి




హైదరాబాద్

గురుకుల విద్యార్థుల సంక్షేమంపై తెలంగాణ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే నోడల్ అధికారుల నియామకానికి ఆదేశాలు జారీ చేసింది. డిటైల్డ్ ఎంక్వైరీ క్యాలెండర్ సిద్ధం చేయాలని సూచించింది. జిల్లా షెడ్యూల్ ప్రకారం.. తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆకస్మిక సందర్శనలతో పాటూ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది. తనిఖీ నివేదికలను వెంటనే - మిగతా3లో

## ఏఐ ఫలాలను ప్రతి ఒక్కరికి, ప్రతిచోటుకు చేరవేద్దాం



- భారత్, అమెరికా టెక్ భాగస్వామ్యం కీలకం
- సముద్ర గర్భ కేబుల్స్‌కు గేట్‌వేగా విశాఖపట్టణం
- రూ.1.36 లక్షల కోట్లతో వైజాగ్‌లో ఫుల్ స్టాక్ ఏఐహబ్
- గూగుల్ ఫీచర్ల వినియోగం భారత్‌లోనే ఎక్కువ
- ఏఐ సమ్మిట్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కీలక ప్రకటనలు



## ఈసీకి సహాయం చేయడానికి జ్యుడిషియల్ అధికారులను నియమించాలి

- సుప్రీం కోర్టు ఆదేశం
- ఎస్ఐఆర్ ప్రక్రియలో ఈసీకి సాయం అందించేందుకు జ్యుడీషియల్ అధికాలను నియమించాలన్న సుప్రీంకోర్టు
- ఈ మేరకు కోల్‌కతా హైకోర్టుకు సూచన
- ఫిబ్రవరి 28వ తేదీ నాటికి ఓటరు జాబితా ముసాయిదాను ప్రచురించేందుకు అనుమతి

# కవిత పార్టీ టీపీజేపీ?



- మే మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీ పేరు ప్రకటిస్తామని, పార్టీ పేరులో తెలంగాణ ఉంటుందని కూడా హింట్ ఇచ్చారామె
- అంతేకాదు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని.. నా మొదటి ఛాయిస్ సిద్ధిపేట.. రెండో ఛాయిస్ బోధన్ అని కవిత చెప్పారు
- ఈ క్రమంలో కవిత పార్టీ పేరు ఇదే అన్న ప్రచారం జరుగుతోంది
- కవిత తన పార్టీ పేరును టీపీజేపీగా నిర్ణయించినట్లు తెలుస్తోంది

హైదరాబాద్

ఈ ఏడాది మేలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించిన సంగతి తెలిసిందే. మే మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీ పేరు ప్రకటిస్తామని, పార్టీ పేరులో తెలంగాణ ఉంటుందని కూడా హింట్ ఇచ్చారామె. అంతేకాదు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని.. నా మొదటి ఛాయిస్ సిద్ధిపేట.. రెండో ఛాయిస్ బోధన్ అని కవిత చెప్పారు. ఈ క్రమంలో కవిత పార్టీ పేరు ఇదే అన్న ప్రచారం జరుగుతోంది. కవిత తన పార్టీ పేరును టీపీజేపీగా నిర్ణయించినట్లు తెలుస్తోంది.తెలంగాణ ప్రజా జాగృతి పార్టీగా నామకరణం చేసినట్లుగా సమాచారం. తన పార్టీ పేరులో తెలంగాణ ఉంటుందని చెప్పిన కవిత.. - మిగతా3లో

## టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్

- ఏప్రిల్ 1 నుంచి కొత్త విధానం!
- ఏప్రిల్ 1 నుంచి టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపుల రద్దుకు ప్రతిపాదన
- ఇకపై ఫాస్టాగ్, యూపీఐ ద్వారా మాత్రమే టోల్ రుసుముల వసూలు
- 98 శాతానికి పైగా ఫాస్టాగ్ వినియోగంతో డిజిటల్ చెల్లింపుల వైపు మొగ్గు
- ట్రాఫిక్ జామ్‌ల తగ్గింపు, సమయం ఆదా లక్ష్యంగా కేంద్రం కీలక నిర్ణయం



# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విఫలం

**అప్పటి అభివృద్ధికి..ఇప్పుడు హడావుడా.?**
**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దమ్ముంటే ఏం చేసిందో చెప్పండి..**
**తన హయాంలో నిధులు విడుదల చేసి ప్రారంభించిన పనులనే రీఓపెన్ చేస్తున్న ఎమ్మెల్యే**
**ఎమ్మెల్యే ఆగడాలను అడ్డుకునేందుకు త్వరలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు..**
**మైలార్ దేవ్ పల్లిని 114 కోట్లతో అభివృద్ధి చేశాం..**
**పదవిలో ఉన్న లేకున్నా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటాం..**
**విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వ్యవహార శైలి సొమ్ము ఒకరిది.. సోకు మరొకరిదిలా మారిందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఎద్దేవా చేశారు.డివిజన్ లో తన హయాంలో మంజూరైన నిధులను తాను మంజూరు చేయించానని చెప్పుకొంటూ శంకుస్థాపనలు చేస్తున్నారని ఆయనకు దమ్ముంటే శంకుస్థాపనలు చేసిన పనులకు సంబంధించిన జీవోలను బయటపెట్టాలని సవాల్ విసిరారు.శుక్రవారం కాటేదాన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల కాలంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను రూ.114కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీజేపీ అధికారంలో లేకపోయినప్పటికీ పోరాడి నిధులు సాధించుకుని డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు.అధికారం ఉన్న లేకపోయినా ప్రజల్లోనే ఉండి ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటానని తెలిపారు.అధికారం అలంకరణ మాత్రమేనని,ప్రజా సమస్యలే నా ఎజెండా అని చెప్పారు.డివిజన్ పరిధిలో సిసి రోడ్స్, బాక్స్ డ్రైన్,పార్కులు యూత్ క్లబ్స్,మహిళ భవనాలు,భూగర్భ డ్రైనేజీ దీపాల సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు.డివిజన్ పరిధిలో 338 పనులు చేయడం జరిగిందని అందులో 254 పనులు పూర్తయ్యాయని తెలిపారు.స్పెషల్ ఫండ్ రెండు కోట్ల రూపాయలతో లక్ష్మీగూడలో కళ్యాణ నిర్మాణం, ప్రేమావతిపెట్,లో రజక సంఘం గగన్ పహాడ్ లో డ్రైనేజీ పనులు,యూత్ క్లబ్ నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు.

**శిలాఫలకాలు ఎందుకు పెడుతున్నారు..**

మైలార్ దేవ్ పల్లి డివిజన్లో తన పేరు ఎక్కడ శిలాఫలకంపై వస్తుందో అన్న అక్కసుతో ఇన్ని రోజులు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు చేయలేదని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శిలాఫలకాల మీద పేరు పెట్టకపోవచ్చు కానీ ప్రజల గుండెల్లో ఉన్న తన పేరును చెరపలేరని గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పుడు ఆనిధులను తానే తెచ్చినట్లు చెప్పుకొంటున్నారని విమర్శించారు.ప్రభుత్వం అధికారులతో పోరాడి శాంక్షన్ చేయించిన పనులను ప్రారంభిస్తున్నారు తప్పితే మీరు ఏ ఒక్క పనికైనా నిధులు తెచ్చారా అంటూ ప్రశ్నించారు.పల్లె చెరువును మినీ ట్యాంక్ బండ్ చేస్తామని పదేళ్లు అవుతుందని ఆవిషయాన్ని ఇప్పటికీ గుర్తు చేయడం లేదని వెల్లడించారు. ప్రజలపై దొంగ ప్రేమను వదిలి అభివృద్ధిని చేయండి స్వాగతిస్తామని హితవు పలికారు.ఈ సమావేశంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు గోదా పాండుయాదవ్,అడికె జనార్ధన్ చెన్ రెడ్డి బుచ్చిరెడ్డి,రావుల భాస్కర్,లిక్కి వెంకటేశ్వర్ రెడ్డి,మన్మోహన్ రెడ్డి,సంతోష్ గౌడ్ వెంకట్ రెడ్డి మధుసూదన్ రెడ్డి,పృధ్విరాజ్,గడ్డం శంకర్,శేఖర్, కుర్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే వేడుకలు








**డ్యాన్సులతో హోరెత్తించిన విద్యార్థులు..**
**విద్యార్థుల కెరీర్‌కు దిశానిర్దేశం చేసిన అధ్యాపక బృందం..**
**భావోద్వేగాల మధ్య మధుర జ్ఞాపకంగా ఫేర్వెల్ డే**
**క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు కళాశాల ప్రిన్సిపాల్ ఉష**

**మంథనిటౌన్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థుల ఫేర్వెల్ డే వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా,ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ. క్రమశిక్షణతో కూడిన విద్యే భవిష్యత్తుకు పునాది అని,లక్ష్యసాధనలో విద్యార్థులు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష మాట్లాడుతు.తమ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు.వచ్చే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరుతూ కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యాబోధన కొనసాగుతుందన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్ లతో విశాలమైన తరగతి గదులతో పాటు అన్ని రకాలసౌకర్యాలు అందు బాటులో ఉన్నాయన్నారు. ఈ వేడుకలో లెక్చరర్లు తమ అనుభ వాలను పంచుకుంటూ విద్యార్థుల పై చదువులకు మార్గనిర్దేశం చేశారు.కార్యక్రమం చివరలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,ముఖ్యంగా సినీ గీతాలకు వేసిన డ్యాన్సులు సభికులను ఎంతగానో అలరించాయి. రంగురంగుల దుస్తుల్లో విద్యార్థులు డ్యాన్సులతో వేదికను హోరెత్తించగా,కేరింతలతో కళాశాల ప్రాంగణం మార్మోగి పోయింది. జూనియర్లు తమ సీనియర్లకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ విద్యార్థుల మధ్య ఉన్న స్నేహభావాన్ని అధ్యాపకులతో ఉన్న గురు శిష్యుల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ జ్ఞాపికలను అందజేశారు.ఈ వేడుక విద్యార్థుల జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని,ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష, అధ్యాపకులు ఆకాంక్షించారు.ఈ వేడుకలు బోధన, బోధనేతర సిబ్బంది సమక్షంలో ఈ వార్షిక వీడ్కోలు వేడుక అత్యంత కోలాహలంగా ముగిసింది.

# సింగరేణి మహిళా కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ పార్టీ వేడుకలు



**మందమర్రి,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** మండల పరిధిలోని సింగరేణి మహిళా జూనియర్, డిగ్రీ,పీజీ కళాశాలలో ఫేర్వెల్ పార్టీ వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థినిలు కళాశాలలో చదువుకున్న సమయంలో వారు సాధించిన విజయాలు,ఎదుగుదలపై గర్విస్తూ వారి భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు. అవుట్‌గోయింగ్ విద్యార్థుల జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికారు.ఈ సందర్భంగా విద్యార్థినులు సాంప్రదాయ వస్త్రాల్లో పాల్గొని జానపద, సినిమా పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి సందడి చేస్తూ అందరిని అలరిస్తూ చిరస్మరణీయమైన ప్రదర్శనను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ హీరాలాల్ ఉపాధ్యాయ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య,ఉద్యోగాల్లో విజయాలను సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.మంచి క్రమశిక్షణతో ప్రణాళికబద్ధంగా చదివితే మంచి ర్యాంకులు వస్తాయని అన్నారు.అదేవిధంగా గత సంవత్సరం పరీక్ష ఫలితాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థినిలకు జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లు చందు యాదవ్,సిహెచ్ రాజేశం అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వనంపల్లి జైపాల్ రెడ్డిని పరామర్శించిన సీపీఐ నాయకులు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి20(సూర్యరేఖ) :** రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి,తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డికి మాతృ వియోగం కావడం బాధకరమని సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు జె ఆనంద్ గౌడ్,రాజేంద్రనగర్ మండలం సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి జే.విజయానంద్ గౌడ్,రంగారెడ్డి జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు జే సదానందం గౌడ్ లు అన్నారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం భల్లాన్ పల్లి గ్రామంలో వనంపల్లి జైపాల్ రెడ్డి తల్లి వనంపల్లి జంగమ్మ మృతి చెందడంతో జైపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు ధైర్యం చెప్పారు. జంగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి20(సూర్యరేఖ) :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో సుమారు రూ.9.80 కోట్లతో చేపట్టే సీసీ రోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు అధికారులు,స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.ప్రభుత్వం అభివృద్ధి పనులకు ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ దశలవారీగా పరిష్కారం చూపిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ విజయ గణపతి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి20(సూర్యరేఖ) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సన్ సిటీ శ్రీ విజయ గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు.శుక్రవారం దేవాలయం వార్షికోత్సవంలో పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..స్వామి కరుణ కటాక్షాలతో అంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు వివరించారు. స్వామి వారి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం తనకెంతో ఆనందాన్నిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించాలి

**--తహసిల్దార్ తిరుపతయ్య**



**దామరగిద్ద,ఫిబ్రవరి20(సూర్యరేఖ) :** మండలంలోని అన్ని గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొని ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించాలని తహసిల్దార్ తిరుపతయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి బాలాజీ ప్రసాద్ సమక్షంలో ఏఈవోలు జిపిఓలు,కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి రైతు విధిగా ఫార్మర్ ఐడి కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులందరికీ వివరించి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు.ఈ నెల 21 నుండి 28 వరకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లక్ష్మి,మండల వ్యవసాయ అధికారి ఏఈవోలు జీపిఓలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అక్రమంగా లావోస్ కు యువతను తరలించి మోసాలకు పాల్పడిన నలుగురు వ్యక్తులు అరెస్ట్

## సైబర్ ఫ్రాడ్ ఉద్యోగాల పేరుతో యువతను అక్రమంగా తరలించి మోసాలకు పాల్పడిన నలుగురు అరెస్ట్..

## పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకుని బలవంతంగా సైబర్ మోసాలు చేయించినట్టు వెలుగులోకి..

## విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టే వారిపై కఠిన చర్యలు..

## నాలుగు సెల్ ఫోన్లు,కీలక పత్రాలు స్వాధీనం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లాలో విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసి లావోస్ దేశానికి అక్రమంగా తరలించిన గ్యాంగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పట్టుబడిన నిందితులు ఇస్లావత్ విజయేందర్ ఏ ఆంద్రూఒబులుపూర్ తండా,మల్లాపూర్ మండలం మీసాల రాజశేఖర్ పెంబట్ల గ్రామం,సారంగాపూర్ మండలఓ, దండుగుల కళ్యాణ్ రమేష్ ఒడ్డెర కాలనీ,రంగపేట గ్రామం,శ్యామ్ రావు రాజశేఖర్ధర్మపురి రాజువైజాగ్,ప్రస్తుతం లావోస్‌లో ఉన్నాడు.నిందితుడు విజయేందర్ 2024 నవంబర్‌లో లావోస్ వెళ్లి అక్కడి సైబర్ ఫ్రాడ్ నెట్‌వర్క్‌లో చేరాడు.ప్రతి వ్యక్తిని లావోస్‌కు రప్పిస్తే ఒక్కొక్కరికి 13,000 యువాన్లు సుమారు రూ.1.75 లక్షలు కమిషన్ ఇస్తామని చెప్పడంతో జగిత్యాల మరియు పరిసర ప్రాంతాల యువతను రిక్రూట్ చేయడం ప్రారంభించాడు.మరియు బ్యాంకాక్ కాల్ సెంటర్ ఉద్యోగం పేరుతో ఒక్కొక్కరి నుండి రూ.75,000 నుండి రూ.1,05,000 వరకు వసూలు చేసి, ముందుగా టూరిస్టు వీసాపై థాయిలాండ్ (బ్యాంకాక్) కు రప్పించి,అక్కడి నుండి ఏజెంట్ల ద్వారా సరిహద్దు అక్రమంగా దాటి లావోస్ దేశంలోని గోల్డెన్ ట్రయాంగిల్ ప్రాంతానికి తరలించేవారు.అక్కడ చైనా కంపెనీల ఆధ్వర్యంలో నడుస్తున్న సైబర్ కాల్ సెంటర్లలో పని చేయమని బలవంతం చేసేవారు.అమెరికా ఇన్ఫ్లుయెన్సర్ల పేర్లతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి,ముఖ్యంగా యు.ఎస్ ఎలో నివసిస్తున్న భారతీయులను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ మోసాలు చేయించేవారు.పని చేయనని చెప్పిన వారికి పాస్‌పోర్టులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడేవారు.మోసపోయిన బాధితుని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నిందితుడు విజయేందర్‌పై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయగా,17న రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో అరెస్ట్ చేసి జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.విచారణలో మిగతా ముగ్గురు నిందితుల వివరాలు వెలుగులోకి రావడంతో వారిని కూడా అరెస్ట్ చేసి,వారి వద్ద నుండి 4సెల్ ఫోన్లు, కీలక పత్రాలు,విదేశీ




ప్రయాణాలకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. విదేశీ ఉద్యోగాలు,త్వరితగతిన వీసాలు కల్పిస్తామని చెప్పే అనుమానాస్పద ఏజెంట్లను నమ్మకూడదని, ఏ సంస్థ ద్వారా అయినా ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక వెబ్‌సైట్లు,ప్రభుత్వ గుర్తింపు వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని ఎస్పీ సూచించారు. మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బాధితులకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు.

# యూరియా బుకింగ్ ఆప్ పై రైతులకు అవగాహన సదస్సు

**మందమర్రి,ఫిబ్రవరి20(సూర్యరేఖ)**రైతులకు ఎరువుల పంపిణీని పారదర్శకంగా, అవినీతి రహితంగా అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ మొబైల్ యాప్ పై వ్యవసాయ అధికారులు గ్రామ,మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు. మండలంలోని ఆదిల్ పేట గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మాట్లాడుతూ...రైతులు ఇకపై యూరియా కోసం డీలర్ల వద్ద క్యూల్లో నిలబడాల్సిన అవసరం లేకుండా, తాము అవసరమైన సంచులను యాప్ ద్వారా ముందుగానే బుక్ చేసుకునే సౌకర్యం కల్పించబడిందని తెలిపారు.గత సీజన్ లో యూరియా అందుబాటులో లేక గతంలో జరిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా యూరియా బుకింగ్ యాప్ ని ప్రవేశపెట్టి రైతులకు సులభతరంగా యూరియా పొందుటకు మార్గం



సుగమం చేసిందన్నారు.ఈ వ్యవస్థతో యూరియా లభ్యత, నిల్వ వివరాలు,పంపిణీ స్థితి పూర్తిగా రైతుల చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. యాప్‌లో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ నమోదు చేసి ఓటిపి ధృవీకరణ అనంతరం రైతులు తమ పంటల అవసరాలకు అనుగుణంగా యూరియా సంచుల సంఖ్యను ఎంపిక చేసుకొని బుకింగ్ చేసుకోవచ్చని, బుక్ చేసిన యూరియా అందుబాటులోకి వచ్చిన వెంటనే రైతులకు ఎస్ఎంఎస్ అలర్ట్ వస్తుందని వివరించారు. ఎరువుల పంపిణీలో అక్రమాలు బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకునేందుకు ఈయాప్ కీలకంగా మారిందని రైతులు అనుమతించబడిన ధరకే యూరియాను పొందవచ్చని తెలిపారు. అధికారిక యాప్‌ను ఉపయోగించి ప్రయోజనం పొందాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ఫెర్టిలైజర్ డీలర్, ఆదిల్ పేట,సారంగపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా గుమ్మడి కుమార్ నియామకం







**ఉద్యమ నాయకుడికి అధ్యక్షుడిగా అవకాశం**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఉద్యమనాయకుడు గుమ్మడి కుమార్ నియామకమయ్యారు.ఈ మేరకు శుక్రవారం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని సమస్యలను క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని తెలిపారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టు పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించాలని సూచించారు.గుమ్మడి కుమార్ మాట్లాడుతూ...గత 15 ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న తనను గుర్తించి పార్టీ అధ్యక్షుని పదవి ఇవ్వడం సంతోషకరమని అన్నారు. 15 ఏళ్లుగా తన గొంతును గుర్తించారు కానీ పదవులు ఇవ్వలేదని అన్నారు.తమపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డి,లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి,కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్,డి.రమేష్ ముదిరాజ్,శీలం తిరుపతిరెడ్డి నోముల రాముయాదవ్,ఎర్రోళ్ల



యాదయ్య బండ రాజేష్ యాదవ్, లక్ష్మిరాజ్ సురేష్ ముదిరాజ్,దుర్గేష్,కొంపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి దగ్గరే మహిళకు పురుడు పోసిన 108 సిబ్బంది

**108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు..**



**మేడ్చల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి 108 అంబులెన్సు సిబ్బంది ఇంటి దగ్గరే పురుడు పోసిన ఘటన ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలో చోటుచేసుకుంది.ఎల్లంపేట వార్డ్ కు చెందిన పాణి నరేష్ కుమార్ తన భార్య సుగ్యని నాయక్ వయసు 31సంవత్సరాలు పురిటి నొప్పులతో బాధ పడుతుంటే 108అంబులెన్సు కి ఫోన్ చేయడంతో 108 అంబులెన్సు సిబ్బంది ఈఎంటి సీతారామ్, పైలట్ తిరుపతి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని సుగ్యని నాయక్ కు నొప్పులు అధికం అవ్వడంతో హాస్పిటల్ కు వెళ్లే సమయం లేదని గమనించిన ఈఎంటి సీతారామ్ ఈఆర్ సీపీ డాక్టర్ శివ సూచనల మేరకు ఇంటిలోపలే పురుడు పోషమని తెలిపారు.సుగ్యని నాయక్ పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చిందని,తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలియజేశారు. డెలివరీ జరిగిన తర్వాత తదుపరి సంరక్షణ కోసం తల్లీ బిడ్డలు ఇద్దరినీ దగ్గరలో ఉన్న మేడ్చల్ కమ్యూనిటీ హాస్పిటల్ కి తరలించడం జరిగినదని అన్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లీ బిడ్డను కాపాడినందున సుగ్యాని కుటుంబసభ్యులు ఈఎంటి సీతారామ్ పైలట్ తిరుపతికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన బైక్‌లకు 25న వేలం



**మంచిర్యాల,ఫిబ్రవరి20 (సూర్యరేఖ)** మంచిర్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను ఈనెల 25వ తేదీ ఉదయం10 గంటలకు జిల్లా కేంద్రంలోని స్టేషన్ ఆవరణలో వేలం ద్వారా విక్రయించనున్నట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గురవయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వేలం ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.ఆసక్తి ఉన్న వారు నిర్ణీత తేదీ, సమయానికి హాజరై వేలంలో పాల్గొనాలని సూచించారు. వాహనాల సంబంధిత వివరాలు ఎక్సైజ్ స్టేషన్‌లో ముందుగా పరిశీలించుకునే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు.పూర్తి వివరాలకు స్టేషన్లో సంప్రదించాలని సూచించారు

## వెంకటాపూర్ గ్రామ హనుమాన్ ఆలయంలో నూతన బోరు మోటారు బిగింపు..

**నేటి ఎద్దడి తొలగించిన గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్**



**మందమర్రి,ఫిబ్రవరి 20(సూర్యరేఖ)** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో గత కొన్ని నెలలుగా నిర్వీర్యంగా ఉన్న బోరు మోటారు సమస్య చివరకు పరిష్కారమైంది. వెంకటాపూర్ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ ప్రతిష్టాత్మక ప్రయత్నాలతో శుక్రవారం నూతన మోటారును బిగించి మళ్లీ పనిచేసేలా చేశారు.బోరు మోటారు పనిచేయకపోవడంతో ఆలయ పరిసరాల్లో నీటి కొరత ఏర్పడి,భక్తులకు, ఆలయ నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. ప్రత్యేకించి ఉదయం,సాయంత్రపు పూజా కార్యక్రమాల్లో నీటి లభ్యత పెద్ద సమస్యగా మారింది. సమస్యను గ్రామసర్పంచ్ సెగ్గం వెంకటేష్ కు గ్రామస్థులు తెలుపగా ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని మోటారు మరమ్మత్తులకు ఆయన ముందుకొచ్చారు.టెక్నీషియన్‌ను పిలిపించి నూతన మోటారు బిగించడంతో తిరిగి సజావుగా పనిచేస్తోంది.నీటి సరఫరా పునరుద్ధరణతో భక్తులు, గ్రామస్తులు ఆయనను అభినందించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ మాట్లాడుతూ...గత కొన్ని రోజులుగా ఆలయంలో నీటి సరఫ రాలో ఇబ్బందులు ఏర్పడి కాలనీవాసులు,భక్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారి ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని నూతన మోటార్ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గ్రామపంచాయతీ పరిధిలో నీటి ఎద్దడి లేకుండా కృషి చేసి రక్షిత మంచినీటి సౌకర్యం కల్పిస్తానని స్పష్టం చేశారు.రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిద్ధుల రాజేశ్వరి,వార్డ్ సభ్యులు వేల్పుల మహేశ్వరి – సాగర్,గ్రామస్థులు పాల్గొన్నారు.

# పిఎన్జి2.0 మేఘా గ్యాస్ స్పెషల్ డ్రైవ్










**విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన మేఘా గ్యాస్**

**మేడ్చల్ ఫిబ్రవరి20(సూర్యరేఖ)** మెగా గ్యాస్ పిఎన్జి 2.0డ్రైవ్ లో భాగంగా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి కాంపిటీషన్లో గెలుపొందిన 40మంది విద్యార్థులకు మెడల్స్తో పాటు,సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా మెగా గ్యాస్ సభ్యులు మాట్లాడుతూ...ఇది ముఖ్యంగా గృహాలకు వాహనదారులకు,పరిశ్రమలకు తక్కువ ఖర్చుతో కూడిన ఇంధనాన్ని అందిస్తోందని తెలిపారు. మేఘా ఇంజనీరింగ్&ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ విభాగమైన మేఘా గ్యాస్ భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ను వేగంగా విస్తరిస్తోందన్నారు.వంట గ్యాస్,వాహన ఇంధనం రంగాల్లో ఇది కీలక పాత్ర పోషిస్తోంది అని అన్నారు.పిఎన్జి అనేది నేరుగా ఇంటికి పైపుల ద్వారా సరఫరా చేయబడే సహజ వాయువు,ఇది సిలిండర్ల అవసరం లేకుండా నిరంతరాయంగా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. దీనివల్ల గ్యాస్ అయిపోతుందనే భయం ఉండదు,బుకింగ్ చేయడం లేదా సిలిండర్ మార్చడం వంటి శ్రమ తప్పుతుంది. అని పేర్కొన్నారు.ఇది గాలి కంటే తేలికైనది,కాబట్టి లీకేజీ జరిగినా త్వరగా గాలిలో కలిసిపోతుంది. తద్వారా ప్రమాద తీవ్రత తక్కువగా ఉంటుందని తెలిపారు.సాధారణ ఎల్పిజి సిలిండర్లతో పోలిస్తే ఇది దాదాపు 20-30 శాతం వరకు తక్కువ ధరను కలిగి ఉంటుందని అన్నారు.మేఘా గ్యాస్ కేవలం ఇళ్లకే కాకుండా,పెట్రోల్,డీజిల్ ధరలతో పోలిస్తే వాహనదారులకు అత్యంత చౌకైన సిఎన్జిని కూడా అందిస్తోందన్నారు.ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా మైలేజీని కూడా పెంచుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెగా గ్యాస్ అసోసియేట్ మేనేజర్ కిరణ్,వినయ్ కుమార్,శ్రీధర్ బాబు,సీనియర్ ఇంజనీర్ రాజు సేల్స్ ఎగ్జిక్యూటివ్ మనోజ్,పాఠశాల ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు





**మేడ్చల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** జిహెచ్ఎంసి మేడ్చల్ డివిజన్ పరిధిలోని మేడ్చల్ పట్టణంలోని రామలింగేశ్వరస్వామి దేవాలయం ప్రక్కన వడ్డెర బస్తీ నివాసి మక్కల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు సొంత గృహం అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రెవెన్యూ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్థానిక జిల్లా నాయకుల సహకారంతో మేడ్చల్ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినందుకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఇప్పటికే కొన్ని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు నిర్వహించామని మిగిలిన ఇళ్ల పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. లబ్ధిదారుల బిల్లులు సమయానికి చెల్లించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టించి అందజేయడం ప్రభుత్వ బాధ్యతగా కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉదండపురం సత్యనారాయణ మేడ్చల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ మేడ్చల్ మాజీ కౌన్సిర్లు నడికొప్పు నాగరాజు ముదిరాజ్,బత్తుల శివ కుమార్ యాదవ్ కాడే మహేష్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు),కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకాల నాగభూషణం రామన్నగారి సంతోష్ గౌడ్ చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్,లతో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవైష్ణవి కళాశాల ముందు విద్యార్థి సంఘాల ఆందోళన








**కళాశాల యాజమాన్యం వేదింపుల మూలంగానే విద్యార్థి ఆత్మహత్య..విద్యార్థి సంఘాలు**
**విద్యార్థి ఆత్మహత్యపై ఎలాంటి అనుమానాలు లేవు కుటుంబ సభ్యులు..**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)**విద్యార్థి మృతికి కారణమైన కాలేజి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం విద్యార్థి సంఘాలు శ్రీ వైష్ణవి కళాశాల ముందు ఆందోళనకు దిగారు.భవాని కాలనీలోని శ్రీవైష్ణవి కళాశాలలో బైపిసి సెకండియర్ చదువుతున్న రితిక గురువారం కళాశాల మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది.విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు టిఆర్ఎస్వి ఏబీవీపీ,టిఎస్ఎస్ ఓ,ఎస్ఎఫ్ఐ సంగాల ప్రతినిధులు కళాశాల ముందు బైఠాయించి కళాశాల అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థి మృతికి కారణమైన కాలేజ్ యాజమాన్యంపై ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవాలన్నారు.కాలేజీ యాజమాన్యం, ఫ్యాకల్టీ వేధింపుల వల్లే విద్యార్థి మృతి చెందిందని ఆరోపించారు.న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించారు.దీంతో పోలీసులు కళాశాల వద్దకు చేరుకొని మృతి చెందిన విద్యార్థికి తగిన న్యాయం చేస్తామని విద్యార్థి సంఘాల సభ్యులకు సూచించారు.ఎలాంటి గోడవలకు జరగకుండా కళాశాల వద్ద బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా మృతి చెందిన విద్యార్థి రితిక తల్లిదండ్రులు విద్యార్థి ఆత్మహత్యపై ఎలాంటి అనుమానాలు లేవని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## కొండపోచమ్మ నుండి హల్ది ప్రాజెక్టులోకి నీటి విడుదల..

**హర్షం వ్యక్తం చేసిన హల్ది వాగు పరివాహక రైతులు..**



**వెల్దుర్తి,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** వెల్దుర్తి మండల వ్యాప్తంగా ప్రవహిస్తున్న హల్ది వాగు పరివాహక రైతులు విజ్ఞప్తి మేరకు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి దృష్టికి రైతుల సమస్యను తీసుకెళ్లి కొండపోచమ్మ నుండి శుక్రవారం 50క్యూసెక్కుల నీటిని హల్ది ప్రాజెక్టులోకి విడుదల చేయడం జరిగింది. అలాగే శనివారం నుండి అదనంగా 350క్యూసెక్కుల నీటిని విడుదల చేసి రైతుల అవసరాలకు అనుగుణంగా నిరంతరం నీటి సరఫరా కొనసాగిస్తారని తెలిపారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సకాలంలో నీటిని విడుదల చేయడానికి కృషిచేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి హల్ది పరివాహక రైతులతో పాటు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## ఈశ్వర్ చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వాలీబాల్ టోర్నమెంట్



**మేడ్చల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** ఈశ్వర్ చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వాలీబాల్ టోర్నమెంటును నేటి నుండి రెండు రోజులు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని గౌడవెల్లి మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.నేడు ఉదయం8 గంటలకు గౌడవెల్లి ఔటర్ రింగ్ రోడ్డు ప్రక్కన శివాజీచౌరస్తా దగ్గర ఈ టోర్నమెంట్ ప్రారంభమవుతుందని గుండ్ల పోచంపల్లి డివిజన్ కు చెందిన అన్ని గ్రామాల 30జట్లు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి వివిధ హోదాలో ఉన్న ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు యువకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రామగుండం మేయర్ మహంకాళి స్వామికి ఘన సన్మానం..

**38వ డివిజన్ కార్పొరేటర్ నెలికంటి రాము ఆధ్వర్యంలో ఆత్మీయ వేడుక**
**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..**
**మేయర్ మహంకాళిస్వామి**





**రామగుండం,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్గా నూతనంగా ఎన్నికైన మహంకాళి స్వామికి 38వ డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 38వ డివిజన్ కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నెలికంటి రాము అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డివిజన్ ప్రజల సమక్షంలో మేయర్ మహంకాళి స్వామిని శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.కార్పొరేటర్ నెలికంటి రాము మాట్లాడుతూ...ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న మహంకాళిస్వామి మేయర్ పీఠాన్ని అధిరోహించడం రామగుండం మున్సిపాలిటీకి గర్వకారణమని కొనియాడారు. సామాన్యుడి కష్టాన్ని గుర్తించే వ్యక్తి నాయకత్వంలో నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు.మేయర్ ఆశయాలకు అనుగుణంగా 38వ డివిజన్ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని,రాబోయే రోజుల్లో రామగుండం కార్పొరేషన్ రాష్ట్రంలోనే మేటిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సన్మాన గ్రహీత,మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ...రామగుండం నగర ప్రజలు, కార్పొరేటర్లు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా నగరంలోని మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం,తాగునీటి సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తామన్నారు. 38వ డివిజన్ ప్రజలు చూపిన ఈఆత్మీయతకు కృతజ్ఞతలు తెలుపుతూ, కార్పొరేటర్లందరినీ సమన్వయం చేసుకుంటూ రామగుండాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,38వ డివిజన్కు చెందిన మహిళలు యువకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మేయర్ మహంకాళి స్వామికి శుభాకాంక్షలు తెలిపారు.

# బెల్లంపల్లిలో మున్సిపల్ ఛైర్మన్ దావా స్వాతి రమేష్ బాబు సన్మానం







**బెల్లంపల్లి,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు నుండి ఘనవిజయం సాధించి మున్సిపల్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దావా స్వాతి రమేష్ బాబును వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి ఆశీస్సులతో ఈవిజయం సాధించారని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా 33వ వార్డు కాంగ్రెస్ నాయకులు బండి రజితరామ్,కాంగ్రెస్ నాయకులు బండి ఈశ్వర్ రజిత శాలువ కప్పి,మిఠాయిలు తినిపించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధికి దావాస్వాతిరమేష్ బాబు నాయకత్వం ఎంతో ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా 33వ వార్డుకు ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...“ఎన్నికల్లో ప్రజలు ఏ తీర్పు ఇచ్చినా మేము ఎప్పుడూ ప్రజల వెంటనే ఉంటాం. పదవి ఉన్నా లేకపోయినా ప్రజా సేవే మా లక్ష్యం..ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తాం”అని తెలిపారు.తమపై అపారమైన ప్రేమ,విశ్వాసం ఉంచిన ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గెలిచినా,గెలవకపోయినా మేము మీతోనే ఉంటాం.మీ ప్రతి సమస్యపై పోరాడుతాం”అని హామీ ఇచ్చారు.ప్రజా సేవకు అంకితభావంతో ముందుకు సాగుతున్న ఈ నాయకులు బెల్లంపల్లి అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆయిల్ ఫాం ప్లాంటేషన్ పై రైతులకు అవగాహన కల్పించాలి


**వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు**




**కామారెడ్డి ఫిబ్రవరి 20(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గం పాల్వంచ మండల కేంద్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుశుక్రవారం పాల్వంచ శివారులో వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫాంమాస్ ప్లాంటేషన్ మొక్కలను హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా,శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,లతో కలసి మొక్కలు నాటారు.కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించి న రైతు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ. కామారెడ్డి జిల్లాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను కూడా సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ మిషన్ వంటనూనెలు ఆయిల్ పామ్ (ఎన్ఎంఈఓ-ఓపి)పథకం కింద ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తున్నదని,రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు.జిల్లాలో ఏర్పాటు చేయనున్న పామాయిల్ మిల్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు గెలలను కొనుగోలు చేసి,14 రోజుల్లోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో అత్యధికంగా వంటనూనెల దిగుబడిని ఇచ్చే పంటలలో ఆయిల్ పామ్ ప్రధానమైనదని సంవత్సరానికి హెక్టారుకు 4 నుండి 6మెట్రిక్ టన్నుల (ఎంటి)నూనె దిగుబడిని ఇచ్చే ఈ పంట ప్రపంచ వంటనూనెల ఉత్పత్తిలో ప్రముఖపాత్ర పోషిస్తోంది.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాతీయ మిషన్ వంటనూనెలు ఆయిల్ పామ్ (ఎన్ఎంఈఓ-ఓపి) పథకాన్ని పురస్కరించుకుని,కేంద్ర వ్యవసాయ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరస్పర పందెం కుదిరించుకున్నారు.

# తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ కు తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నాగరాజు నాదెండ్ల నియామకం






**హైదరాబాద్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నాగరాజు నాదెండ్లను నియమించినట్లు సంస్థ ఛైర్పర్సన్ డాక్టర్.వ్యాసభట్ శ్రీవాణిచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.ఈమేరకు నాగరాజు నాదెండ్ల సంస్థలో తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా నియమితులైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. “నామీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఛైర్పర్సన్ డాక్టర్.వ్యాసభట్ శ్రీవాణి చౌదరి,మా నియామకానికి కృషి చేసిన జట్ల పద్మావతి,జనరల్ సెక్రటరీ తెలంగాణ,లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని స్పష్టం చేశారు.బాధితులకు అండగా నిలిచి న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.“సంస్థ అభివృద్ధికి సద్వ్యవస్థాపకతతో పనిచేస్తానని వెల్లడించారు.హక్కులు భంగమవుతున్న ప్రతిసారి తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ తరపున గట్టిగా స్పందించి అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు.నా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచినట్లుంది,”అని వారు అన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు,స్థానిక ప్రముఖులు సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైనతెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగరాజు నాదెండ్లను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగిత్యాల ఎంసిహెచ్‌వి సదరం శిబిరాన్ని పరిశీలించిన జిల్లా అదనా పు కలెక్టర్ బి.రాజాగౌడ్




**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా ఎంసిహెచ్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఐసాధారంఉడిద శిబిరాన్ని జగిత్యాల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ రాజాగౌడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డిఆర్డిఓ రఘువరన్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంసిహెచ్ బ్లాక్‌లోని ఒపీ వార్డులు,వ్యాక్సిన్ వార్డులు,ఓపి రిజిస్ట్రేషన్ విభాగం,ఫార్మసీ విభాగం మరియు ల్యాబ్ విభాగాన్ని సందర్శించి,రోగులకు అందిస్తున్న వైద్య సేవలు మరియు సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. అదేవిధంగా పాత ఆసుపత్రి భవనంలో కొనసాగుతున్న సాధారంఉడిద పునరుద్ధరణ(రినోవేషన్)పనులను కూడా పరిశీలించి,పనుల నాణ్యత మరియు వేగాన్ని మరింత మెరుగుపరచాలని కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు.రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ,సేవలను మరింత సమర్ధవంతంగా మరియు మెరుగు పరచాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమఎంసిహెచ్ ఆసుపత్రి పరిపాలనా అధికారి వేణుకొండల్ రెడ్డి,ఆర్ఎంఓలు డా.మహేష్ రావు,డా.డా.విజయ్ కుమార్ రెడ్డి, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాయికల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మంచి ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా చదవాలి..

**తాట్లవాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భోగరమేష్**



**రాయికల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** పదవతరగతి వార్షిక పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా చదవాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో తాట్లవాయి పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్,మానిటరింగ్ టీంసభ్యులు బొమ్మకంటి రవికుమార్,యం.రవీందర్లు పదవ తరగతి విద్యార్థుల అంతర్గత పరీక్షల ఎఫ్.ఎ మార్కులను, రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మార్చిలో జరిగే వార్షిక పరీక్షల్లో100శాతం ఫలితాలు సాధించాలని ఆదిశగా విద్యార్థులు ఇష్టపడి చదివి ధైర్యం తో భయం లేకుండా పరీక్షలు వ్రాయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఇటిక్యాల ప్రధానోపాధ్యాయులు యస్.సదాశివ్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మతరంగిణి ఎ.రజిత,యస్.శోభ, పి.రమేష్ యం.డి.రాజమహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి పెల్లిలో సర్పంచ్ గుమ్మడి సంతోష్ ఆధ్వర్యంలో గ్రామసభ..








**రాయికల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మర్ పెల్లిలో గ్రామసభ జరిగింది. గ్రామంలో సిఆర్ఆర్ఎస్ సిపి 2024-25 సిసి రోడ్ డ్రైనేజ్ హరిజనవాడలో ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ గుమ్మడి సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజులలో కుమ్మరిపల్లి గ్రామంలో సిసి రోడ్లు మురికి కాలువలు అవసరం ఉన్న వద్ద చూసి వాటి నిర్మాణంకు ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తెచ్చే విధంగా ఉన్నానని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే శుక్రవారం గ్రామసభలో సర్పంచ్ గుమ్మడి సంతోష్ అధ్యక్షతన జరిగింది. గ్రామస్తులు అన్ని విధాల సహకరించాలని మునుముందు అభివృద్ధి కొరకై గ్రామ నాయకులు సూచించిన విధంగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్,నాల్గవ వార్డు సభ్యులు,ఇద్దశీ నవీన్, వార్డ్ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

# చిలుకానగర్ లో బీఆర్ఎస్ కు భారీ షాక్

**కాంగ్రెస్ పార్టీలో చేరిన మాల,మాదిగ సంఘాల నాయకులు**

**ఇక “బన్నాల పన్ను“చెల్లించాల్సిన అవసరం లేదు..**

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,ఫిబ్రవరి20 (సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు మరోసారి భారీ షాక్ తగిలింది.చిలుకానగర్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.చిలుకానగర్ డివిజన్ కు చెందిన మాల,మాదిగల సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు.

**-పదేళ్ల బీఆర్ఎస్ దోపిడీకి విముక్తి..**

రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దోపిడీ చేశారని పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు.అభివృద్ధి, సంక్షేమం ముసుగులో బీఆర్ఎస్ నాయకులే దోచుకున్నారన్నారు.

**బన్నాల పన్ను“ పేరుతో రూ.వందల కోట్ల దోపిడీ..**

చిలుకానగర్ డివిజన్ లో మొన్నటి వరకు కార్పొరేటర్ గా చేసిన వ్యక్తి “బన్నాల పన్ను“ పేరుతో భారీగా వసూళ్లకు పాల్పడినట్టుగా పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు.హైకోర్టు కాలనీ సమీపంలో రూ.100 కోట్ల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారన్నారు.ఇదే కాదు ఇలాంటివి ఎన్నో ఉన్నాయన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లీందన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు రమణ,చెర్ల బలరాం, కొంద్ర రాములు,మారేపాక సాయిలు,పోలాటి కిష్టయ్య కూరెల్లి యాదగిరి,రాంనర్సయ్య,సిహెచ్ ఐలయ్య మారేపాక నాగయ్య,బి.అంజయ్య,ఎస్ నరసింహ పోడిశెట్టి కృష్ణ,ఎం.శ్రీనివాస్,జి.రాములు, ఎం.శ్రీనివాసరావు రవి మురళి బాబురావు, కనకరాజు,ఎల్ల స్వామి,రాజేందర్,సలేందర్,కోటి, కార్తీక్,భాస్కర్,వెంకటస్వామి,పోచయ్య,బాలకృష్ణ, రామకృష్ణ,మహేష్ రాములు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్,ఆగిటి ఆగంరెడ్డి బజారు జగన్నాథ్ గౌడ్,కొంపల్లి బాలరాజు ఏబ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, లింగంపల్లి రామకృష్ణ,ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి,సుశీలమ్మ మంచాల రఘు,శ్రీరాములు మహేందర్ ముది రాజ్ గండికోట గణేష్,దుడుగుల శంకర్ అమర్ మోయునుదిన్,సత్యం,భాస్కర్ రెడ్డి, చంద్రయ్య రాధాకృష్ణ శ్రావణ్ జగన్ రవి శివ డేవిడ్ చాంద్ పాషా కిరణ్ మరియు ఒక చిలకనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నాయకగూడెం సర్పంచ్ కొత్తూరి పుష్పనాథ్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య




**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాయక గూడెం సర్పంచ్ కొత్తూరీ పుష్పనాథ్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పుష్పనాథ్ కి మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,లు ముఖ్యఅతిథిగా హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతో నేడు సాధ్యం అయిందని అన్నారు.అర్హులైన అందరికీ రెండవ విడతలో ఇందిరమ్మఇండ్లను మంజూరు చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రాల రాజేందర్రెడ్డి,మాజీ సర్పంచ్ రాజేశ్వరి,మాజీ ఉపసర్పంచ్ ఏలూరి గంగారెడ్డి, రవీందర్ గంగారెడ్డి,మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రేచపల్లికి బస్సు సౌకర్యం పునరుద్ధరించండి..

**జగిత్యాల బస్సు డిపో మేనేజర్ కు ఉమ్మడి రేచపల్లి సర్పంచ్లు విజ్ఞప్తి..**



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** రేచపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం గణనీయంగా తగ్గిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రేచపల్లి ఉమ్మడి సర్పంచ్ బాస మహేష్,గడ్డం గంగారాం,మైనేని ప్రమీల,భూక్యా భారతి,లు జగిత్యాల బస్సు డిపో మేనేజర్ కు వినతి అందజేశారు.గతంలో రోజుకు రెండు బస్సులు ప్రతి 30నిమిషాలకు ఒక్క రోజుకు16 ట్రిప్పులు నడిచినప్పటికీ, ప్రస్తుతం ఉదయం ఒకసారి, సాయంత్రం మరోసారి మాత్రమే బస్సు నడుస్తోందని సర్పంచ్,లు తెలిపారు.విద్యార్థులు,మహిళలు, ఉద్యోగులు,కూలీల దైనందిన ప్రయాణం కష్టసాధ్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రయోజనాలు గ్రామానికి చేరాలంటే తక్షణమే రోజుకు కనీసం రెండు బస్సులు కేటాయించి ఒక బస్సు ఉదయం 6:00 నుండి రాత్రి 8:00 వరకు నిరంతరంగా నడిపించాలని ఉమ్మడి రేచపల్లి సర్పంచ్లు వినతి పత్రంలో కోరామని తెలిపారు.

## జగిత్యాల బంజారాభవన్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ 287జయంతి ఉత్సవాలు

**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి20 (సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా కేంద్రంలో బంజారాభవన్ లో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287జయంతి(భోగ్ భండార్)ఉత్సవాల్లో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బంజారా సర్పంచులను సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రకృతి ఆరాధకులు బంజారా బిడ్డలు..రాజకీయాల్లోకి రాకముందు బంజారా గుడేలలో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది జగిత్యాల నడి బొడ్డున బంజారా భవన్ కు దాదాపు 10కోట్ల స్థలం కేటాయించడం జరిగింది. బంజారా నాయకులతో నాకు మంచి అనుబంధం ఉంది.రాయికల్ లో ఎంపీపీ జడ్పీటీసీ లను గెలిపించుకోవడం జరిగింది.రాజకీయంగా ప్రాధాన్యం కల్పించడం జరిగిందని అన్నారు. బంజారా హాస్టల్ కోసం రూ1.42 కోట్లు మంజూరు చేయటం జరిగిందని వివరించారు. విద్యతో పాటే వికాసం హాస్టల్ స్థలం విషయంలో ప్రత్యర్థి వర్గం ఎంతో మంది విమర్శించినా బంజారా బిడ్డల విద్య కోసం స్థలం విషయంలో అనేక మార్లు రెవెన్యూ అధికారులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. కోర్టు కేసు ఉన్నందువల్ల బంజారా పోస్ట్ మెట్రిక్ హాస్టల్ స్థలం వివాదం ఉండడం వల్ల రెవెన్యూ అధికారులు వేరే చోట స్థలం కేటాయించడం కోసం చొరవ తీసుకోవాలని వేదిక మీద నుంచి ఆదేశించారు. మనస్ఫూర్తిగా బంజారా హాస్టల్ పూర్తి చేయటానికి కృషి చేస్తానని తెలిపారు. బంజారా భవన్ భవనానికి నిధులు మంజూరు చేస్తా..ప్రభుత్వంతో పాటు విద్యావంతులు కూడా



ఆర్థికంగా కొంత చొరవ తీసుకోవాలని భవనం పూర్తి చేయాలని తన వంతుగా వారం రోజుల్లో భవన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,డిపిఒ మదన్మోహన్,రాజ్ కుమార్,డిఈఒ రాము, వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా కమిషనర్ స్పందన ఆదేఎడిఎ జవహర్ నాయక్,కౌన్సిలర్,లు ప్రశాంత్ రావు,అరవ లక్ష్మీ మమత రామకృష్ణ రెడ్డి,కూతురు శేఖర్,జిల్లా బంజారా అధ్యక్షులు గోవింద రాజు తిరుపతి నాయక్ నరేందర్ నాయక్ ఎంపీడీవో ఎమ్మెర్వోలు బంజారా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశం భూపతిపుర్



**రాయికల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ నందు రాయికల్ మండల పరిధిలోని వివిధ పాఠశాలల పనిచేస్తున్న 50 శాతం ఉపాధ్యాయులకు ఈ సంవత్సరపు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాధికార శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ...ఎజెండా ప్రకారం నేర్చుకున్న అంశాలను మీమీ పాఠశాలలో అమలుపరిచి,విద్యాభివృద్ధి కృషి చేయాలని అయన కోరారు.ఈ సమావేశంలో కాంప్లెక్స్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, రిసోర్స్ పర్సన్స్ వేల్పుల గంగారాజం,ఎలిగేటి నరేష్ సిఆర్పి రాజేష్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి అస్వస్థత..సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్ చికిత్స

**మాజీ మంత్రి జీవన్ రెడ్డిని పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి అడ్లూరి..**



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురై సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జీవన్ రెడ్డి అనారోగ్యం విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీఅడ్డూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం జగిత్యాల జిల్లా పర్యటనను వాయిదా వేసుకున్నారు. సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి జీవన్ రెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.

## మధుయాష్కీగౌడ్ రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించండి..

**ప్రజల నాడి తెలిసిన నాయకుడు రాజ్యసభ సభ్యుడిగా ఉంటె తెలంగాణ ప్రజలకు మేలు..**



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి 20 (సూర్యరేఖ)** రాజకీయ దురంధరుడు పరిపాలనాధ్యక్షుడు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ)అధికార ప్రతినిధిగా ఉన్న మధు యాష్కీగౌడ్ కు రాజ్యసభ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆవకాశం కల్పించాలని కోరుతూ మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు కే.యం. గురుచరణ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కే.యం. గురుచరణ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర రాజకీయ నాయకుడు మధుయాష్కీగౌడ్ 2004లో క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చాడని,అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నుండి 2004లో నిజామాబాదు స్థానం నుండి పోటీ చేసి పార్లమెంట్ లోకి తొలిసారి అడుగు పెట్టాడన్నారు.ఆయన రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుల్లో ఒక్కడని గుర్తు చేసారు.2007లో ఏఐసిసి కార్యదర్శిగా నియమితుడయ్యాడని, 2009లో నిజామాబాదు స్థానం నుండి తిరిగి లోక్ సభకు ఎన్నికయ్యాడు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని తెలంగాణ వాణిని ఎప్పటికప్పుడు అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళడని 2014లో పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి అనంతరం 2015లో ఆయనను ఏఐసీసీ అధికార ప్రతినిధిగా కాంగ్రెస్ హైకమాండ్ నియమించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయ నాయకుడు మధుయాష్కీగౌడ్ 2004లో 14వ,2009లో 15వ లోక్సభకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని నిజామాబాదు లోక్సభ నియోజకవర్గం నుండి భారత జాతీయ కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నికయ్యారన్నారు.మధు యాష్కీగౌడ్ ని తెలంగాణ పీసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్గా 2021జూన్ 26లో జాతీయ కాంగ్రెస్ పార్టీ నియమించిందని తెలిపారు. 2023జూలై 14న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ (టీ-పీసీసీ) ప్రచార కమిటీ ఛైర్మన్గా మధు యాష్కీ గౌడ్ నియమితులయ్యాడని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల నాడి తెలిసిన నాయకుడు మధుయాష్కీగౌడ్ రాజ్యసభ సభ్యుడిగా ఉంటె తెలంగాణ ప్రజలకు మేలు కలుగుతోందని గురు చరణ్ అభిప్రాయం వ్యక్తం చేసారు.

# డ్రగ్స్ కు నో చెప్పి క్రీడలకు ఎస్ చెప్పే సమాజాన్ని నిర్మించుకోవాలి







**గ్రేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్**

**ఉప్పల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని టీంశివాజీ -390ఆధ్వర్యంలో "సేనో టూడ్రగ్స్" అనే గొప్ప సామాజిక సందేశంతో గురువారం రాత్రి శక్తిసైనగర్ డివిజన్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన చాందిని క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... క్రీడలు యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచే ఉత్తమ మార్గమని ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలంటే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శాలు యువతలో ధైర్యం క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు"డ్రగ్స్‌కు నో చెప్పి,క్రీడలకు యెస్ చెప్పే సమాజాన్ని నిర్మించడమే మన లక్ష్యం"అని స్పష్టం చేస్తూ,ఈ తరహా సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు,ఉత్సాహంగా పాల్గొన్న యువతకు నెమలి అనిల్ కుమార్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. యువత క్రీడలవైపు మొగ్గు చూపితే సమాజం మత్తు పదార్థాల బెడద నుండి రక్షించబడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్రదాన శిబిరం



**బెల్లంపల్లి,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, శంభవి నేత్ర దర్శిని కేంద్రం సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్షా శిబిరం ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. ఈ శిబిరంలో మొత్తం 60 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా,అందులో 11 మంది శస్త్రచికిత్సకు అర్హులుగా గుర్తించబడ్డారు. అర్హులైన వారికి లయన్ నేత్ర ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. జనవరి నెలలో నిర్వహించిన శిబిరంలో గుర్తించిన రోగులకు కూడా ఈ నెలలోనే ఉచిత శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించా రు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా ఇలాంటి శిబిరాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆదర్శ్ వర్ధన్ రాజు, మాజీ అధ్యక్షురాలు ఎర్ర సువర్ణ,జయచందర్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** ఉప్పల్ కుతుబ్షాహి పెద్ద మజీద్ కాంగ్రెస్ నాయకులు మౌలానా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి,ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం గొప్ప సేవా కార్యక్రమమని మౌలా నాని ప్రశంసించారు. మతసామరస్యం ఐకమత్యం సమాజానికి బలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అజ్జు,అల్లా భాషా,జలీల్ పాషా కాసిం,కాజా,అన్వర్ పాషా అఫ్జల్ సలీం, మినాజ్,నాగూర్ భాషా ఖాజా రసూల్ మొహ్మద్,అష్రఫ్,మౌలాలి జంగీర్ జబ్బార్ జుబేద్, కుతుబ్షాహి ఉప్పల్ పెద్ద మజీద్ కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు మరియు పట్టణ ప్రజలు తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు

**గంధం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దోమల ఫాగింగ్ మిషన్లను డీసీకి అందజేసిన మాజీ కార్పొరేటర్**




**ఉప్పల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** రామంతాపూర్ డివిజన్ పరిధిలో దోమల బెడదతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు తక్షణమే స్పందించారు. గంధం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా కొనుగోలు చేసిన కొత్త దోమల ఫాగింగ్ మిషన్లను (2)ఉప్పల్ సర్కిల్ ఆఫీస్ లో డిప్యూటీ కమిషనర్ రాజుకి అందజేయడం జరిగింది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మాజీ కార్పొరేటర్ జోత్స్నా నాగేశ్వరావుకు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రములో జిహెచ్ఎంసీ ఎంటమాలజీ ఎస్ ఈ. మాధవరెడ్డి,డి. ఈ సాయితరుణ్ ఏ. ఈ. భారతి, బిఆర్ఎస్ నాయకులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, సురం శంకర్ చాంద్ పాషా,తూట్ నరసింహ మనీష్ మద్దూరి శ్రీను,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,లడ్డు,గౌతమ్ పవన్ ప్రవీణ్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్పగడ్డ డివిజన్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర

**పాల్గొన్న ఇర్షాద్ ఖాన్**



**ఉప్పల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)**బీరప్పగడ్డ డివిజన్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా బీరప్పగడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)హాజరై కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)మాట్లాడుతూ. ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం యువతకు ప్రేరణ ఆయన ధైర్యసాహసాలు,నాయకత్వ లక్షణాలు మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. మన ప్రాంతంలో సౌహార్దం, ఐక్యతను కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి అని అన్నారు. ర్యాలీ శాంతియుతంగా ఉత్సాహభరితంగా జరిగింది. హిందూ,ముస్లిం సోదరులు సమానంగా పాల్గొని సామరస్యాన్ని చాటారు. మహిళలు,యువత,స్థానిక ప్రజల చురుకైన భాగస్వామ్యంతో శోభాయాత్ర విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో సునీల్ కిట్టు, అనిల్, సాయి పండు రాజు పవన్ దత్తు సంపత్, అమెరిక్ జునైద్ హైదరాబాద్ నూర్ మహమ్మద్ తదితరులు మరియు డివిజన్‌కు చెందిన మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** వెంకట్ రెడ్డినగర్ డివిజన్ లోని వాసవినగర్ సత్యనగర్ రామంతాపూర్ మెయిన్ రోడ్,కాలనిలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరై శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ...ఛత్రపతి శివాజీ మహారాజ్ 14 ఏండ్లకే కత్తి పట్టి యుద్ధం చేసి మొఘలులను ఎదిరించి హిందూ స్వరాజ్యం స్థాపించాడు. సనాతన దర్మం ఇంకా బ్రతికి ఉంది. అంటే అది ఆయన గుర్తు చేశారు. ప్రజలు ఏపార్టీలో ఉన్న సనాతన ధర్మాన్ని మర్చిపోవద్దని,మనమే ధర్మాన్ని కాపాడాలి,ప్రతి ఒక్కరి ఇంట్లో ఒక శివాజీ మహారాజ్,శంబాజీ మహరజ్ లాంటి పిల్లలని తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## నాంపల్లి సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు..




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో స్థానికంగా కలకలం రేగింది. కోర్టులో బాంబు అమర్చామని,అది పేలబోతుందని దుండగులు మెయిల్లో పేర్కొన్నారు. నాంపల్లిలోని సీబీఐ కోర్టు సిబ్బంది అప్రమత్తమై వెంటనే పోలీసులకు,అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అధికారులు కోర్టు ప్రాంగణంలో సీబ్బంది,న్యాయవాదులను,వాద ప్రతివాదులను అప్రమత్తం చేసి బయటకు పంపారు. బాంబు,డాగ్ స్క్వాడ్లతో కోర్టు ప్రాంగణం విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## బెల్లంపల్లి శ్రీబుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర ఆదాయం రూ.12,63,278




**బెల్లంపల్లి,ఫిబ్రవరి 20 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీబుగ్గ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల15వ తేదీ నుండి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించిన మహాశివరాత్రి జాతర ద్వారా రూ. 12,63,278 ఆదాయం వచ్చినట్లు ఎండోమెంట్ అధికారులు వెల్లడించారు. జాతర అనంతరం ఆదాయాన్ని లెక్కించగా అభిషేకం బహిరంగ వేలం,ప్రత్యేక దర్శనం టికెట్లు,కళ్యాణ కట్టలు,హుండీ ద్వారా ఈ మొత్తము వచ్చినట్లు అధికారులు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి రూ. 1,23,909 అధికంగా ఆదాయం నమోదైనట్లు పేర్కొన్నారు. భక్తుల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఆదాయం కూడా పెరిగిందని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి..

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.డి.ఏ ప్యాలెస్ సమీపంలో గత 9వ తేదీ గిర్కపల్లి నుండి పురానాపూల్ వైపు వెళుతున్న తెల్లటి రంగు ట్రాలీడీ కొనగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని వ్యక్తిని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లుగా కుల్సుంపురా పోలీస్ స్టేషన్ ఎస్సై భాస్కర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## భవననిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి అసిస్టెంట్ కమిషనర్ గంగాధర్ ను కలసిన కోడూరు శ్రీధర్,శశిభూషణ్





**నాంపల్లి,హైదరాబాద్, ఫిబ్రవరి20(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని గుడిమల్కాపూర్ డివిజన్లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పార్టీ నేతలు,కార్మిక నాయకులతో కలసి బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ సీనియర్ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు కోడూరి శ్రీధర్ సాగర్ పర్యవేక్షణలో వెంకటేశ్వర లేబర్ అస్సోసియేషన్ అధ్యక్షులు శశిభూషణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ గంగాధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పుష్ప గుచ్చము అందజేసి గుడిమల్కాపూర్ డివిజన్లో గల భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వివరింస్తూ,వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ సాగర్ మాట్లాడుతూ...ఆయన కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించి,డివిజన్లో ప్రత్యేక క్యాంప్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారన్నారు. ఆయనతో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా లేబర్ కార్డులు జారీ చేయడంతో పాటు,వారికి ఉన్న సమస్యలను స్వయంగా విని,వాటి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని,ఆయన సానుకూల స్పందనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అధికారిని కలసిన వారిలో కార్మిక నాయకులు నర్సిమ్మ,వాసు,డేలీ,గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ పెద్ద చెరువు ట్యాంక్బండ్ పై పోరాటయోధుల విగ్రహాలు ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి ఇవ్వాలి

**మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**

**ఉప్పల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** రామంతపూర్ పెద్ద చెరువు ట్యాంక్ బండ్ పై మహనీయులు చరిత్రకారులు,పోరాట యోధుల విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ శుక్రవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో రామంతపూర్ నెహ్రూనగర్ బద్ది పోచమ్మ దేవాలయం నుండి ఇందిరానగర్,సత్యనారాయణ టెంపుల్ మీదుగా రామంతపూర్ ప్రధానరహదారి పబ్లిక్ స్కూల్ వరకు బీజేపీ శ్రేణులు,కుల సంఘాల నాయకుల ర్యాలీ నిర్వహించారు.చరిత్రకారులు, పోరాటయోధులు,మహనీయులకు సంబంధించిన ఫోటోలతో కూడిన ప్లకార్డ్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ...దేశ





సమగ్రతను కాపాడుటకొరకు,దేశభక్తిని పెంపొందించేందుకు మహనీయుల విగ్రహాలు ఏర్పాటు కోరకు డిమాండ్ చేసేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.విగ్రహాల ఏర్పాటు వలన సేవాభావం,దేశభక్తి, స్ఫూర్తిదాయకం పెరుగుతాయి.ప్రభుత్వం విగ్రహాల ఏర్పాటుకు రాకపోవడం వలన,ప్రభుత్వం విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఈ ఊరేగింపు చేపట్టామని స్పష్టం చేశారు.ప్రభుత్వం విగ్రహాల ఏర్పాటుకు అనుమతిస్తే సరే సరేసరి, లేకపోతే రామంతాపూర్,హబ్సిగూడ ప్రజానీకం ఏకతాటిపై తీసుకువచ్చి బంద్ కు పిలుపునిచ్చి, ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.రామంతపూర్ మినీట్యాంక్ బండ్ పై మహనీయులు,చరిత్రకారులు,పోరాటయోధుల గ్రహాల ఏర్పాటు చేసే వరకు విరమించే ప్రసక్తే లేదన్నారు.ఈ ర్యాలీలో వివిధ కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన పరిశోధన ఫలితాలతో కూరగాయ పంటలలో అధిక దిగుబడి







**జాతీయ సదస్సులో శాస్త్రవేత్తలు,నిపుణులు**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** దేశవ్యాప్తంగా చేపడుతున్న ముమ్మర పరిశోధనలు, ఆవిష్కరణలతో కూరగాయ పంటల్లో అధిక దిగుబడులు సాధ్యమవుతున్నాయని దేశవ్యాప్తంగా జాతీయ సదస్సుకు హాజరైన నిపుణులు శాస్త్రవేత్తలు తెలిపారు.హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న కూరగాయల పంటలపై అఖిలభారత సమన్వయ పథకం44వ వార్షిక సమావేశం కార్యక్రమానికి హాజరైన సుమారు300 మంది శాస్త్రవేత్తలు పలు పరిశోధన అంశాలు పంచుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ వ్యవసాయ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొరతగా ఉన్న కూరగాయల సమస్యను పరిష్కరించడానికి 908కి పైగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఆధ్వర్యంలో ఎనిమిది వందలకు పైగా ఉత్తమ కూరగాయల సాగు వాలంటీర్లుగా రైతులను తీర్చిదిద్ది,వారిచేత ఇతరులకు శిక్షణ ఇస్తామని అన్నారు.రాష్ట్రంలో రైతుల ఆదాయం రెండింతలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,అందుకు రైతులకు అందుబాటులో మార్కెటింగ్ వ్యవస్థను తీసుకొస్తామని అలాగే ప్రత్యేకించి కూరగాయల ఉత్పాదకతను పెంచడానికి దేశవ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతులను రైతులకు పరిచయం చేస్తామన్నారు. 2047నాటికి వికసిత్ భారత్ లో భాగంగా గ్లోబల్ సమ్మిట్ లో 12ఫోకస్ ఏరియాలతో ఉద్యాన రంగాన్ని రాష్ట్రంలో బలోపేతం చేసేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నామని,రాష్ట్ర జిడిపి మూడు ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడానికి రైతుల పాత్ర ముఖ్యమని,అలాగే సమతుల్య ఎరువుల వాడకంతో నేలల్లో కర్బన శాతం పెంచుకోవాలి. ప్రస్తుతం 0.3శాతం కర్బనం ఉందని వ్యవసాయ కార్యదర్శి సురేంద్రమోహన్ అన్నారు.దేశంలో ఉద్యాన రంగం ప్రాముఖ్యత రోజు పెరగడం శుభదాయకమని,ఉద్యాన పంటల విలువ సాలిన 7.6 లక్షల కోట్లు ఉందని భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుధాకర్ పాండే అన్నారు.గత12 సంవత్సరాల్లో ఉద్యాన పంటల విస్తీర్ణం రెండింతలు అయిందని, 2047 నాటికి 747 బిలియన్ డాలర్ల విలువతో ఈ రంగం ఉంటుందన్నారు.దేశంలో13 శాతం సాగు విస్తీర్ణంలో 36.9 కోట్ల టన్నుల ఉత్పత్తి సాధ్యమవుతుందన్నారు.2047నాటికి 59.9 కోట్ల టన్నుల ఉత్పత్తి అవసరం ఉందని తెలిపారు, ధాన్యాల ఉత్పత్తి వినియోగం నెలకు 11కిలోల నుండి 9కిలోలకు తగ్గిందని,అదే విధంగా ఉద్యాన ఉత్పత్తుల వినియోగం ఐదు కిలోల నుండి 9.7 కిలోలకి పెరిగిందని ఆయన పేర్కొన్నారు.స్పీడ్ బ్రీడింగ్,స్పీడ్ జీనోమిక్స్,జీనోమ్ ఎడిటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను కూరగాయల అభివృద్ధికి వాడుకోవాలి.సాలీనా 5700 కోట్ల రూపాయలు విలువైన పంటకోత అనంతరం ఉద్యాన ఉత్పత్తుల నష్టం జరుగుతుందన్నారు.భవిష్యత్తులో పర్యావరణ మార్పులకు తట్టుకునే ఎగుమతికి అనువైన పలు చీడపీడలు తట్టుకునే మేలైన నీటి వాడకం అధిక పోషకాలు కలిగిన కూరగాయల రకాలను అభివృద్ధికి పరిశోధనలను ముమ్మరం చేయాలని కోరారు. విత్తన ఉత్పత్తిలో మేలైన సాంకేతిక పద్ధతులు ఇప్పటికే అభివృద్ధి చేశామని చెప్పారు. గతంలో మూడు లక్షల ఎకరాల్లో ఉన్న కూరగాయ సాగు ఒక్కలక్ష ఎకరాలకు పడిపోయిందని,వెంటనే మరో రెండింతల మేర ఈవిస్తీర్ణం పెరగాల్సిన అవసరం ఉందని ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఉత్తమ టెక్నాలజీలను మనం వాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.మరో



రెండు నెలల్లో రాష్ట్రంలో ఉన్న 400రైతు ఉత్పత్తి కంపెనీ సభ్యులకు కూరగాయ ఉత్పత్తిలో మేలైన శిక్షణ ఇస్తే బాగుంటుందని తెలిపారు.అలాగే విశ్వవిద్యాలయానికి మిరప,ఔషధ మొక్కల్లో ఏఐసిఆర్పి కేంద్రాలు మంజూరు చేయాలని ఐసిఏఆర్ ను కోరారు.దేశంలోని 60పరిశోధన స్థానాలు కూరగాయలపై ముమ్మర పరిశోధనలను చేపడుతున్నాయని భారతీయ కూరగాయల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ కుమార్ అన్నారు.ఇప్పటికే ఐదు దశకాలలో 640 నూతన కూరగాయల రకాలు అభివృద్ధి చేశామని,వైరస్ ను తట్టుకునే రకాలు,అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాలపై పరిశోధనలపై దృష్టి సారిస్తున్నామన్నారు.

**-పబ్లికేషన్స్ విడుదల..**

2025కు ఉత్తమ ఏఐసీఆర్ పీ కేంద్రంగా ఎంపీకేవి, రాహురికి అందింది.ఈ సందర్భంగా ఏఐసీఆర్ పీ వార్షిక నివేదిక,ఉద్యానవర్సిటీ వార్షిక నివేదిక,బెండ, బీరలో డ్రోన్ పరిశోధనపై రచనలను ఈ సందర్భంగా విడుదల చేశారు. కార్యక్రమంలో బెంగళూరులోని ఐ హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ టికె బెహరా,అని ఎన్ బీపీజీర్ డైరెక్టర్ డాక్టర్ జిపి సింగ్,మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ లవకీడి,ఎన్ఐఆర్ సిఏ రాజమండ్రి డైరెక్టర్ డాక్టర్ శేషు మాధవ్,పరిశోధన సంచాలకులు లక్ష్మీనారాయణ,లోకల్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ అనిత కుమారి,డాక్టర్ చీనా,డాక్టర్ పి.ప్రశాంత్ దేశవ్యాప్తంగా కూరగాయల్లో పరిశోధన చేస్తున్న 300 మంది శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# భారత జాతి వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**

**ఉప్పల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి, మొఘల్ సామ్రాజ్యానికి ధీటుగా ఎదురొడ్డి,స్త్రీలను గౌరవిస్తూ,హిందూ ధర్మ పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా చిలుకనగర్, బీరప్పగడ్డలో శోభ యాత్రలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ. ఆయన వీరత్వం,ధైర్యం,న్యాయపాలనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని తిరుగులేని మరాఠా రాజ్య స్థాపకుడు,మత సామరస్యానికి పట్టం కట్టిన ఆదర్శ పాలకుడు,అసమాన పోరాట యోధుడు శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,అంబేద్కర్ నగర్ గోపి,చిన్న మరియు యువజన నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,జల్లిమోహన్, దాసరి



కృష్ణ,ముద్దం శ్రీనివాస్, పలే రమేష్, రోహిత్ బాలెందర్,బాల మల్లేష్,మాస శేఖర్ శ్యామ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధుల నుండి బోరుబావి తవ్వించిన ప్రముఖ సంఘ సేవకులు..



**శివంపేట,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** శివ్వంపేట మండలంలోని మల్లు పల్లితాండలో మంచినీటి సౌకర్యం లేదన్న విషయాన్ని తండావాసులతో తెలుసుకొని ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి బోరుబావినీ వేయించారు.ఈ కార్యక్రమంలో మల్లుపల్లి తాండ సర్పంచ్ కేతావత్ నరేష్,ఉపసర్పంచ్ విజయ్, ఉసిరికపల్లి సర్పంచ్ సుజాత కృష్ణారెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వార్డు మెంబర్ సబిత, పద్మ,మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ దేవుని స్వామి,పిట్ల సత్యనారాయణ, రాజేష్,కేతావత్ హరిచంద్,కేతావత్ హటియ, కేతవత్ తుకారం,దేవుని మహేష్,రమేష్,సాయి గోపాల్,రవి,రాజు,అమృ,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ప్రముఖ సంఘ సేవకులు..



**శివంపేట,ఫిబ్రవరి20 (సూర్యరేఖ)** శివ్వంపేట మండలంలోని మల్లుపల్లి తండాలో ఆర్థిక ఇబ్బందితో బాధపడుతున్న విషయం తెలుసుకొని కేతావత్ తుకారంకు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి రూ.5వేలు ఆకుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్లుపల్లి తాండ సర్పంచ్ కేతావత్ నరేష్,ఉపసర్పంచ్ విజయ్,ఉసిరికపల్లి సర్పంవ్ సుజాత కృష్ణారెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వార్డ్ మెంబర్ సబిత పద్మ మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ దేవుని స్వామి పిట్ల సత్యనారాయణ,రాజేష్,కేతావత్ హరిచంద్,కేతావత్ హటియ కేతవత్ తుకారం దేవుని మహేష్ రమేష్ సాయిగోపాల్ రవి రాజు అమృ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలు, కేసీఆర్ నోట విలువైన మాట..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సారథి,బీఆర్ఎస్ పార్టీ అధినేత,10 సంత్సరాలు తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలను పాలించిన కేసీఆర్ 72వ పుట్టిన రోజును పురస్కరించుకొని కార్వాన్ నియోజకవర్గం జియాగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులూ కే.ఎన్.వినోద్ కుమార్,మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో మర్యాదపూర్వకంగా అధినేత కేసీఆర్ ను వారి ఫామ్ హౌస్ లో కలసి శాలువాతో సత్కరించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలని వర్ణిస్తూ అదే శాలువాను కే.ఎన్.వినోద్ కుమార్ కు కప్పి పార్టీని పటిష్ట పరచడం కోసం పనిచేయాలని కోరారని కే.ఎన్.వినోద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ..కేసీఆర్ నోట వెలువడిన మాట బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలు అని చెప్పిన మాటలు నాలో నూతన ఉత్సాహాన్ని నింపాయన్నారు.

## నేడు విద్యుత్తు అంతరాయం..

**కొల్చారం ఏఈ మహమూద్ అలీ**





**కొల్చారం,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని అంసాన్ పల్లి 33/11 కె.వి ఫీడర్ మెయింటెనెన్స్ పనులు ఉండడం వలన శుక్రవారం ఉదయం 8:00గంటల నుండి సాయంత్రం1:00గంట వరకు 33/11 సబ్ స్టేషన్ అంసాన్ పల్లి పరిధి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏఈ మహమూద్ అలీ తెలిపారు.రైతులు మరియు గ్రామ ప్రజలు సహకరించాలని కొల్చారం మండలం విద్యుత్ ఏఈ తెలిపారు.

# జగన్నాథ్ పూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**రాయికల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం పెందుర్ కృపాసాగర్ వనితా దంపతుల చోరవతో గ్రామ సర్పంచ్ "పరాచ శంకర్"సమక్షంలో జరిగింది.ఈ వైద్య శిబిరాన్ని హైదరాబాద్‌కు చెందిన ఆశ్రయ్యం -హ్యాండ్ అఫ్ హోప్ సంస్థ రూరల్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్మెంట్ హైదరాబాద్ సంస్థతో సమన్వయంతో నిర్వహించింది.మొబైల్ మెడికల్ వాన్ ద్వారా గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు డయాగ్నస్టిక్ సేవలు మరియు అవసరమైన ఉచిత మందులు అందించబడ్డాయి. ఇశీధులో సుమారు 350అన రోగ్య భదితులు పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం మరియు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను





వినియోగించుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన జగన్నాథ్‌పూర్ కార్యదర్శి మౌనిక,ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం,యువజన నాయకులు,ఆత్రం సచిన్‌రాజ్,పెందూర్ కృపా సాగర్ భీంరావు కుమార్,మాడావి అరుణ్‌కుమార్, ధర్మ,ఆత్రం నిఖిల్ ఆత్రమ్ తేజ్‌కుమార్,మెస్రం నూక,జైపాల్ తరుణ్ సంజీవ్,పెందూర్ సుధాకర్ పటేల్,ఆత్రం బీర్షవ్ పెందూర్ మారుతి,పెందూర్ రాజు,ఆత్రం గంగారాం,సిడాశీ భీమ్,పంద్రం వేణు,కారాబరి రమ్య,కొరెంగా అనోజా గ్రామయువతిలు,మరియు గ్రామ ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఆరోగ్య శిబిరాలను నిర్వహించేందుకు తమ కట్టుబాటును సంస్థలు పునరుద్ఘాటించాయి.

## ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ..
## రూ.2 కోట్లతో ఉప్పల్ పాఠశాలలో భవన నిర్మాణం







**అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి20 (సూర్యరేఖ)** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధనతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పీట వేశారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.2 కోట్ల నిధులతో చేపట్టనున్న పాఠశాల నిర్మాణ స్థలాన్ని పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి,ఎంఈవో రామారావుతో కలిసి పరిశీలించారు.విద్యా రంగానికి సీఎం రేవంత్ రెడ్డి కావాల్సినన్ని నిధులను మంజూరు చేస్తూ పాఠశాలల భవనాలను నిర్మిస్తున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోనూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇదే తరహాలో భవనాలను నిర్మించేందుకు కృషి చేయనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామారావు,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష మేడం సీనియర్ ఉపాధ్యాయులు అశోక్,డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్,ఈగ అంజయ్య లింగంపల్లి రామకృష్ణ,హనుమంత్ రెడ్డి,బజారు జగన్నాథ్ గౌడ్,అమర్నాథ్,సోన్నెలా బాలరాజు జీయగూడెం అబ్రహం నర్సింగ్ అలుగుల అనీల్ కుమార్ అల్వల భాస్కర్,తోకట రాజు,జనగామ రామకృష్ణ,బకారం అరుణ్ విజయ్ కుమార్ సిల్వరు ప్రెమ్ కుమార్, నోముల సురేష్ సాయి రెడ్డి,భారత్,దేవరాజ్, మనోజ్, బాషా సుధాకర్, ప్రకాష్ భాస్కర్ అజయ్ ప్రభాకర్ ప్రత్యుష్ క్రాంతి సోన్నెలా అశ్విని అంబికా మల్లేశ్వరి నర్సమ్మ సత్యమ్మ హేమలత గీత,లక్ష్మి, కిష్టమ్మా మహేశ్వరి కమలమ్మ,భాగ్యమ్మ,సరిత, లక్ష్మమ్మ సంధ్యా లలిత తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలి







## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలోనీ జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టులను ఏవిధంగా చదవాలి,మంచి మార్కులు ఎలా స్కోర్ చేయాలో మెళకువలు చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.విద్యార్థులు బట్టి పద్ధతికి స్వస్తి పలికి,విషయ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.తూచా తప్పకుండా ప్రత్యేక తరగతులకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు టీవీ,ఫోను,సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలన్నారు.ఇష్టంతో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్య పరిష్కారమే లక్ష్యంగా

**సర్పంచ్ ఉపసర్పంచ్ కృషి**

**వెల్దుర్తి,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** ప్రజల సమస్య పరిష్కారమే లక్ష్యంగా వెల్దుర్తి సర్పంచ్ దండెం ఆదర్శ్ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్ పనిచేస్తున్నారు మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రధాన రహదారిలో ప్రజల సౌకర్యార్థం అమర్చిన వీధిలైట్లు పనిచేయకపోవడంతో నిత్యం రాత్రి వేళల్లో అంధకారం ఏర్పడి రహదారి వెంట ప్రయాణించే వాహన దారులతోపాటు పాదచారకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం శుక్రవారం నూతన వీధి లైట్లను అమర్చి వాహనదారులు మరియు గ్రామ ప్రజలు సమస్యను పరిష్కరించారు.దీంతో గ్రామ ప్రజలు పడుతున్న సమస్యను తెలుసుకుని పరిష్క



రించిన సర్పంచ్,ఉపసర్పంచ్లను ప్రజా సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామ సమస్యలే పరిష్కారంగా గ్రామపంచాయతీ పాలకవర్గం నిత్యం పనిచేస్తుందని, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తెస్తే వాటి



సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జామా మసీదు నూతన కమిటీ ఎన్నిక..



**మందమర్రి,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని అంగడి బజార్ జామా మసీదులో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా రహమత్ ఖాన్, ఉపాధ్యక్షులుగా ఖాదర్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎండి అబ్బాస్ నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ...తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్న ముస్లిం సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మసీదు అభివృద్ధికి, నిరుపేద ముస్లిం సోదరుల సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జామ మసీద్ ఇమామ్ అబ్దుల్ సమద్,ఎండి అన్వర్,మజార్,సలావుద్దీన్,ఎండీఅహమ్మద్, మున్వర్ బాబా, ఎండి అబ్బు,ఎండి జాఫర్,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తొమ్మిదవ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలు..



**మందమర్రి,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** పట్టణంలోని శ్రీకృష్ణ గార్డెన్ లో ఈనెల 22న నిర్వహించనున్న తొమ్మిదవ తెలంగాణ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలను విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు రంగు శ్రీనివాస్ కోరారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...యువతకు దేహదారుఢ్యంతో పాటు వ్యాయామం,స్వీయ రక్షణ,పొందేందుకు కుంగ్ ఫూ కరాటే క్రీడల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. యువతలో ఆత్మరక్షణ విశ్వాసం పెంపొందాలంటే కరాటే క్రీడల్లో నైపుణ్యం సాధించాలన్నారు. కరాటే పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు హరికృష్ణ,రంగు రమేష్, రమేష్ రాజా, రామ్మోహన్,కృష్ణలు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా సెక్యూరిటీ గార్డుల టెండర్లు..

**సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్**



**మందమర్రి,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** సింగరేణిలో 90మంది అవుట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డుల కేటాయింపు కోసం మందమర్రి ఏరియాలో నిర్వహించిన టెండర్ల ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెరా దుర్గరాజ్ ఆరోపించారు.శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి,అర్హత లేని సంస్థలకు టెండర్లు కట్టబెట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.మాధవ్ సెక్యూరిటీ సర్వీస్,తిరంగ సెక్యూరిటీ అండ్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ సంస్థలకు సరైన ధృవీకరణ పత్రాలు లేవని పేర్కొన్నారు.అధికార పార్టీకి చెందిన మంత్రులు,నేతల అండతో అధికారులపై ఒత్తిడి తెచ్చి ఫైళ్లను వేగంగా కదిలిస్తున్నారని మండిపడ్డారు. ఎల్1 కాంట్రాక్టర్ టెండర్ డ్రాపద్ధతిలో ఎంపికైన తర్వాత హోమ్ డిపార్ట్మెంట్ కు చెందిన పసరా (పిఎఎస్ఎఆర్ఎ)లైసెన్స్ ను ఒక్క రోజులోనే సృష్టించి సమర్పించారని దుర్గరాజ్ తెలిపారు.వర్క్ ఆర్డర్ తేదీలు,జిఎస్టి వివరాలు పొంతన లేకుండా ఉన్నాయని,ఈఎస్ఐ,పిఎఫ్ బిల్లులు,బ్యాంక్ స్టేట్మెంట్లను నిశితంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఎల్2 కాంట్రాక్టర్ కు సంబంధించి ఫైనాన్షియల్ ఇయర్ లో ఒక నెల తక్కువగా ఉందని, పసరా లైసెన్స్ వచ్చి రెండు నెలలు కూడా కాకముందే ఏడాది అనుభవం ఉన్నట్లు పత్రాలు ఎలా సమర్పిస్తారని ప్రశ్నించారు.ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ రెగ్యులేషన్ యాక్ట్ 2005ప్రకారం లైసెన్స్ రాకముందు చేసిన పని అనుభవంగా చెల్లదని స్పష్టం చేశారు. కొన్ని సంస్థల వద్ద పని చేయకపోయినా చేసినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించారని ఆరోపించారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని,పూర్తిస్థాయి డాక్యుమెంట్లు ఉన్న వారికే టెండర్ కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# నేను ఆడుకున్న మైదానం ఇది

**అభివృద్ధి చేసే అవకాశం నాకే వచ్చింది..**
**రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి క్రీడా పాలసీ అమలు..**
**రాష్ట్రస్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి..**








**నారాయణపేట(ధన్వాడ),ఫిబ్రవరి20(సూర్యరేఖ)** నేను చిన్నతనంలో ఇదే మట్టి మైదానంలో ఆడుకున్నా..ఇప్పుడు క్రీడలశాఖ మంత్రిగా ఈ మైదానాన్ని అభివృది చేసే అవకాశం నాకు వచ్చింది. ఈమక్తల్ మినీ స్టేడియం అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు చేశాం..త్వరలో పనులు కూడా ప్రారంభిస్తామని రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ, మత్స్య,క్రీడలు యువజన సర్వీసులశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి సీఎం కప్ సెకండ్ ఎడిషన్ కబడ్డీ పోటీలను మొదటగా సరస్వతి దేవి,హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడల జెండా ఆవిష్కరించి,క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను మంత్రి ప్రారంభించారు. 33జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుంచి మంత్రి,జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కబడ్డీ పోటీలు శుక్రవారం ప్రారంభమై నాలుగు రోజుల పాటు అట్టహాసంగా కబడ్డీ పోటీలు జరగనున్నాయి. ఈ కబడ్డీ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 33జిల్లాల నుండి వచ్చిన 60జట్లు పోటీలలో పాల్గొనను న్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్,జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, జిల్లా స్పోర్ట్స్అధికారులు హాజరయ్యారు. సిఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ కోసం మక్తల్ కు అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ కు ధన్యవాదాలు తెలిపారు. తాను చిన్న తనంలో ఇక్కడే ఈ మట్టిలో ఆడేవాళ్ళమనీ,ఈ మట్టిలో ఆడిన వ్యక్తిగా ఇక్కడ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు. మక్తల్ లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేస్తామని,33 జిల్లా నుండి1200 మంది క్రీడాకారులు ఇక్కడికి వచ్చారని,మక్తల్ మినీ స్టేడియంకు 25కోట్ల మంజూరు చేశామని పునరుద్ఘాటించారు. జిల్లా కలెక్టర్ కోరిక మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైదానం అభివృద్ధి కోసం కూడా 25కోట్లు మంజూరు చేశామని స్పష్టం చేశారు. క్రీడలకు రాష్ట్ర బడ్జెట్ లో 1600వందల కోట్ల కేటాయిస్థామని,క్రీడాకారుల కోసం 25కోట్లతో గచ్చిబౌలిలో స్పోర్ట్స్ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 125 మంది చిన్నారి వివిధ క్రీడల్లో రాణించడంతో క్రీడాకారులకు రవాణా చార్జీలు ప్రభుత్వం 6కోట్ల 50 లక్షల చెల్లించిందని తెలిపారు. మక్తల్ లో ఆడుతున్న 33 జిల్లాల కబడ్డీ క్రీడాకారుల జాతీయస్థాయిలో రాణించడానికి మంచి అవకాశముందన్నారు. కబడ్డీ క్రీడ మట్టి వాసన నుండి పుట్టిన క్రీడ అని,రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులు ఆటలో నైపుణ్యం ప్రదర్శించాలి తద్వారా జాతీయ స్థాయికి సెలెక్ట్ కాగలుగుతారని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రూ.3కోట్ల పారితోషికం ఇస్తున్నామన్నారు. క్రీడల,క్రీడాకారుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో సానుకూలంగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి క్రీడా కారులను వెలికితేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం స్పోర్స్ పాలసీ తీసుకొచ్చిందనీ చెప్పారు. బడ్జెట్ లో ఈసారి స్పోర్ట్స్ కు అధిక నిధులు కేటాయించబోతున్నామని వెల్లడించారు. గ్లోబల్ సుమ్మిట్ లో క్రీడాశాఖకి రూ.25 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ...సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతి జిల్లాకు ఒక ఆటను ఎంపిక చేశారని,మన జిల్లాకు కబడ్డిని ఎంపిక చేయగా రాష్ట్రంలోనే ఇదే మొదటి ఈవెంట్ అని తెలిపారు. ఇది మంచి అవకాశమని,జిల్లాకే గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతోనే రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యత వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం అందరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెడుతున్నారని ఇలాంటి క్రీడల నిర్వహణతో వాటిపై యువకులు ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వచ్చిన క్రీడాకారులు, కోచ్ లు,వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల పాటు ఇక్కడే మహిళలు,పురుషులకు వేర్వేరుగా బస ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే అల్పాహారం భోజనం ఇతర వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. మూడు రోజుల పాటు క్రీడాకారులు ఆడే కబడ్డీ ఆటను చూసి మిగతా విద్యార్థులు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ...ఆటలలో కబడ్డీ కల్చరల్ కింగ్ అని అన్నారు. దేశంలో కబడ్డీ ఆటకు ఎంతో ప్రాధాన్యం ప్రాముఖ్యత,ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు. 4 వేల సంవత్సరాల చరిత్ర కబడ్డీకి ఉందన్నారు. మన దేశం ఇప్పటిదాకా కబడ్డీలో మూడు సార్లు ప్రపంచ కప్ సాధించిందని ఎస్పీ తెలిపారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్,ఎస్పీ తో కలిసి గ్రౌండ్ లోకి వెళ్ళి క్రీడాకారులతో కబడ్డీ ఆడి లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస,వైస్ చైర్ పర్సన్ శైవిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధాలక్ష్మారెడ్డి,డిఇఓ గోవిందరాజులు,జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకటేష్ శెట్టి,బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు, కోచ్‌లు వ్యాయామ ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## ఉప్పల్ వెలుగు గుట్ట దేవస్థానం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ గొరిగే బిక్షపతి కురుమ గుండెపోటుతో మృతి..



**ఉప్పల్,ఫిబ్రవరి20 (సూర్యరేఖ)** వెలుగుట్ట దుర్గా మల్లి కార్జునస్వామి దేవాలయం అభివృద్ధిలో ప్రముఖపాత్ర వహించిన గొరిగే బిక్షపతి కురుమ శుక్రవారం ఉదయం10 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. దేవాలయ అభివృద్ధిలో 200సంవత్స రాల పురాతన గుడికి మెట్లు కట్టించారు. ధజస్తంభం ఏర్పాటు చేశారు ఆరు సార్లు మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాలు ఒగ్గు పూజారులచే ఏడు రోజులు కల్యాణోత్స వాలు అగ్నిగుండాలు గొలుసులు తెంపడం బోనాలు అన్నదానాలు అనేక కార్యక్రమాలు చేపట్టి దేవాలయ పునర్ నిర్మించారు. ఉప్పల్ కురుమ బస్తీ బారత్ నగర్ చెందిన గోరిగే బిక్షపతికి ఇద్దరు కుమారులు హైకోర్టు ఏజీపీ గొరిగే మల్లేష్ పెద్ద కుమారుడు,బిజెపి జనరల్ సెక్రెటరీ వెంకటేష్ నలుగురు కుమార్తెలు ఉన్నారు. గొరిగే కృష్ణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వీరి సోదరుడు అంత్యక్రియలో శనివారం ఉదయం 10గంటలకు ఉప్పల్ కురుమ బస్తీలో నిర్వహించబడును. గ్లోబల్ స్కూల్ వారి సొంత పొలంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## భూబాధితులకు నష్టపరిహారం పెంచాలి..

**కేంద్ర ప్రభుత్వం మీద నిందలు మోపుతున్న రాష్ట్ర ప్రభుత్వం..**
**కోట్ల విలువైన భూమికి లక్షల రూపాయలు నష్టపరిహారం..**
**రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యంతోనే రైతులకు నష్టం..**
**రైతుల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నాం..**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగిరాములు**



**రామాయంపేట,ఫిబ్రవరి20 (సూర్యరేఖ)**రామయంపేట మీదుగా వెళ్లే బైపాస్ రోడ్డులో చాలామంది రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు ఆరోపించారు. రామయంపేట మీదుగా ఎల్కతుర్తి వరకు మంజూరైన జాతీయ రహదారి రామయంపేట వద్దకు రాగానే బైపాస్ వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యత రైతులకు నష్టపరిహారం ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఇవ్వడంలో విఫలమైందని ఆరోపించారు. కోట్ల విలువైన భూమికి కేవలం 10 లక్షలకు మాత్రమే నష్టపరిహారం ఇస్తుందని అన్నారు. జాతీయ రహదారులు కేంద్రం ఆధీనంలో ఉన్నప్పటికీ అవి పూర్తయ్యే వరకు భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఇవ్వాల్సి ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపైనే అబాండాలు మోపడం సరైన పద్ధతి కాదన్నారు. భూసేకరణ చట్టం ప్రకారం భూబాధితులకు నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఉందన్నారు. మెదక్ ఎమ్మెల్యే అధికార పార్టీలో ఉండి కూడా బాధ్యత రైతుల పక్షాన మాట్లాడకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ విషయంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులతో జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని అన్నారు. రైతులకు ఎక్కడ అన్యాయం జరిగిన వారి పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులకు అన్యాయం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల బాధను అర్థం చేసుకొని వారికి నష్టపరిహారం తగిన విధంగా అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రామారావు పల్లెలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శిబిరం






**రాయికల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కళాశాల జగిత్యాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా యోగ, శారీరక వ్యాయామం చేయడం జరిగింది. మొదటి సెషన్ లో భాగంగా శుక్రవారం రాయికల్ మండలం రామారావుపల్లె గ్రామంలో గ్రామ పంచాయతీ పరిసరాలు మరియు ప్రైమరీ స్కూల్ ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేయడం అలాగే గ్రామస్తులకు శ్రమదానం గురించి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఓరియంటేషన్లో భాగంగా ప్రత్యేక అతిథిగా జాతీయ సేవాపథకం జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ హాజరై విద్యార్థులకు అలాగే వాలంటీర్లకు ఎన్ఎస్ఎస్ లో ఎలాంటి కార్యకలాపాలను నిర్వహించాలి వాటి యొక్క లక్ష్యాలను ఉద్దేశాలను వివరించి ఉత్తమ విలువలను ఏ విధంగా అలవర్చుకోవాలి అనే అంశాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన తాటిపెల్లి గంగాధర్, ఎన్ఎస్ ఎస్ సీనియర్ వాలంటీర్ ప్రవీణ్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటి రాజేందర్, ఉప సర్పంచ్ పోతరాజు జమున కార్యదర్శి ఎర్ర వనిత ఎన్ఎస్ఎస్ పిఓలు ఎండి అప్సర్ సాయిచంద్ ఫిజికల్ డైరెక్టర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కాలనీ వాసులకు అండగా ఉప్పల్ బిఆర్ఎస్ నేత ఆకుల మహేందర్



**ఉప్పల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** శ్రీశ్రీనగర్ కాలనీ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రీశ్రీనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీనగర్ కాలనీ ప్రజల సంక్షేమం దృష్ట్యా,సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు ఆకుల మహేందర్ వ్యక్తిగత నిధులతో సహాయ ఫౌండేషన్ ద్వారా కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.50,000/-(యాభై వేల రూపాయలు)విలువైన చెక్కును అందజేశారు. ఈ చెక్కును కాలనీ వాసుల సమక్షంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు మనోజ్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఆకుల మహేందర్ కి అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ,ట్రాఫిక్ పర్యవేక్షణతో పాటు ప్రజలకు భద్రతా భావం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత క్రీడల ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలి





**సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు బహుమతుల ప్రధానం..**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడ్చల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** మేడ్చల్ సర్కిల్ గుండ్ల పోచమ్మపల్లి డివిజన్ పరిధిలో మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రవిముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్సాహభరితంగా జరిగింది. ఫైనల్‌లో విజయం సాధించిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.1,00,000నగదు, రన్నరప్ జట్టుకు రెండవ బహుమతిగా రూ.30,000 నగదు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్,అలాగే మాజీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్కప్రభాకర్ గౌడ్,హాజరై విజేత జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ...క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యం

**ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తాం..**
**12వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతాం..**
**ఏ వార్డులో కూడా వివక్ష చూపించ..**
**రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య**







**రామాయంపేట,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని రామయంపేట మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య అన్నారు. శుక్రవారం కౌన్సిలర్లతో కలిసి అధికారికంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మాట్లాడారు.అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతామని ఇచ్చిన హామీలను ఎక్కడ కూడా తప్పమని అన్నారు.ఎక్కడ కూడా వార్డుల్లో వివక్ష చూపించకుండా అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఎమ్మెల్యే రోహిత్ రావ్ ఆధ్వర్యంలో రామయంపేటను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడడంతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధి ఆదర్శంగా చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు,వైస్ చైర్మన్ పోచమ్మ నవనీత గణేష్,కొక్కు ప్రవీణ్, గూగుల్ రవి,బైరం సప్న,చౌదరి చరిత,పుట్టి సందీప్, గజవాడ నాగరాజు శంకర్ గౌడ్,దేవుని రంజిత్ కుమార్ మద్దెల మాధవి రమేష్,దానికి శ్యామల స్వామి కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో దళిత సర్పంచ్ కు అవమానం..

**ప్రోటోకాల్ పాటించలేదని కిష్టాపూర్ సర్పంచ్ ఆవేదన**
**అధికారులు స్పందించాలి..**

**ధన్వాడ,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** గ్రామాల్లో చేపట్టే ప్రతి అభివృద్ధిలో కానీ.. శంకుస్థాపనలు..అభివృద్ధి ప్రారంభోత్సవాల్లో స్థానిక సర్పంచ్ తప్పనిసరి..కానీ ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామంలో దళిత సర్పంచ్ కు అవమానం చోటుచేసుకుంది.ప్రోటోకాల్ పాటించకుండా అవమానపరిచారు అంటూ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళ్తే మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మండ్లను ప్రారంభించారు.శుక్రవారం మంచి దినం కావడంతో నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు గృహప్రవేశాలు చేశారు.ఈ గృహప్రవేశాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.కిష్టాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ పాటించలేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చిట్టెంపర్నికరెడ్డి వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి ఇందిరా మాఇంట్లో ప్రారంభోత్సవానికి కిష్టాపూర్ గ్రామానికి వచ్చి తమను ఆహ్వానించలేదని వాపోయారు.ప్రోటోకాల్ పాటించకుండా ఒక సర్పంచ్ గా మాకు ఆహ్వానం లేకుండా మాగ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఎలా ప్రారంభిస్తారు అంటూ కొండయ్య ప్రశ్నించారు.ఈ విషయంలో అధికారులు స్పందించాలంటూ వాపోయారు.

## రసభాసగా మహిళా సమాఖ్య భవన భూమిపూజ..



**నిజాంపేట,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో శుక్రవారం మహిళా సమాఖ్యభవన భూమిపూజ రసాభాసగా మారింది.గ్రామ తీర్మానం లేకుండా భవన నిర్మాణానికి ఎలా భూమి పూజ చేస్తారని గ్రామస్తులు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అధికారులను అడ్డుకుని గొడవకు దిగారు.దీంతో ఉద్రిక్తత నెలకొనడంతో ఏపీఎం అశోక్,పంచాయతీరాజ్ అధికారులు శరత్,సైట్ ఇంజనీర్ రవీందర్ భూమిపూజ చేయకుండానే వెనుదిరిగారు. నిధులు మంజూరైనా గ్రామస్థుల నిరసనతో పనులు ప్రారంభం కాకుండానే నిలిచిపోయాయి. గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం కొందరు ఆటంకం కలిగిస్తున్నారని వాళ్ల వ్యక్తిగత ప్రయోజనాల కోసం గ్రామాభివృద్ధి కుంటుపడేలా చూస్తున్నారని గ్రామ సర్పంచ్ ఆరోపించారు.గ్రామస్తుల సలహాలు సూచనల మేరకు పనిచేస్తున్నమన్నారు.గ్రామంలో ఉన్నటువంటి సమస్యను అధికారులు ఎలా పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే..

## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం..

**కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్**



**మేడ్చల్,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కట్టించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.తమది పేదల ప్రభుత్వమని,ప్రజా సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.గుండ్ల పోచంపల్లి డివిజన్ లో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో తోటకూర వజ్రేష్ యాదవ్ టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అభినందన సభలో కల్లూరు మున్సిపాల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్



**ఖమ్మం,ఫిబ్రవరి 20(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పుల్లయ్య బంజర్ 11వ వార్డ్ కౌన్సిలర్ కిష్టంశెట్టి లక్ష్మీ కొండలరావు ఆధ్వర్యంలో భారీ అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది.తదుపరి శాలువాతో సత్కరించి మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సభలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ. కల్లూరు పంచాయతీ నుండి నేటి వరకు అభివృద్ధి చేసింది తుమ్మల, తరువాత పొంగిలేటి,ఇప్పుడు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ విజయకుమార్ అని అభినందించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ... మున్సిపాలిలో ఉన్న 20 వార్డులకు ఒక్కొక్క వార్డుకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయా, మంత్రి సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకుని త్వరలోనే పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కాంగ్రెస్ యూనియన్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,ఏఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి,10వ వార్డ్ కౌన్సిలర్ పెద్ద బోయిన లక్ష్మీనరసింహారావు యాస శ్రీకాంత్,గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించిన కంటారెడ్డి తిరుపతిరెడ్డి..




**నిజాంపేట,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం పోచమ్మల కులానికి చెందిన గంగారపు రాములు(53)శుక్రవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మృతుని దహన సంస్కరాలకై 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చలిమేటి నాగరాజు,మాజీ సర్పంచ్ విజయ్, లచ్చపేట రాములుగౌడ్,పన్యాల వెంకటరెడ్డి, దుబాసి సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

## 21న బాటనీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఇంటర్వ్యూ



**బెల్లంపల్లి,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న బాటనీ గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఈనెల 21న ఇంటర్వ్యూ డెమో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఉదయం10గంటలకు మంచిర్యాల ప్రభుత్వ ఐడి డిగ్రీ కళాశాలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.సంబంధిత సబ్జెక్టులో పీజీ 55 శాతం మార్కులు (ఎస్సీ,ఎస్టీ వారికి 50 శాతం)ఉండాలి.పీహెచ్డీ అభ్యర్థులకు ప్రాధాన్యం, అనంతరం నెట్,స్లెట్ లేదా సెట్ అర్హత గల వారిని పరిగణలోకి తీసుకుంటారు.డిగ్రీ స్థాయి బోధన అనుభవానికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. వివరాలకు 9959269975 సంప్రదించవచ్చు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థత గురై త్వరగా కోలుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల్ జిల్లా, ఫిబ్రవరి 20 (సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోగ్య విషయంలో అస్వస్థకు గురై హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని తెలిసింది. త్వరగా కోలుకొని ప్రజా జీవితంలో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నాను అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ..




**నిజాంపేట,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** మండల పరిధిలోని షౌకత్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సునీత బాబు,ల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కట్టించాలని కృత్యనిత్యంతో పని చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్యామల,వార్డు సభ్యులు లాల్యనాయక్,నరేష్ నాయక్ సూర్యనాయక్,రాజు,నాగరాజు,బాల్ రెడ్డీ,బిక్షపతి భాస్కర్ సత్యవ్వ మంజుల భాగ్యవ్వ, మమత,శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకై ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే..



**నిజాంపేట,ఫిబ్రవరి20(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బ్యాగరి పోచయ్య,చాకలి నారాయణ,ఇద్దరు అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు,లదృష్టికి తీసుకెళ్లగా దయ హృదయంతో స్పందించి వెంటనే మృతుల దహన సంస్కారాల కొరకు కాంగ్రెస్ నాయకులకు చేతుల మీదుగా మృతుల కుటుంబాలకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చింతల స్వామి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భాస్కర్ గౌడ్,ఉపాధ్యక్షులు రంగ శేఖర్,రావిపల్లి మహేందర్ రెడ్డి,బ్యాగరి రాజేష్ రంగనర్సింలు రంగ కృష్ణ,బాసమహేష్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఒక్క పని చేసుంటే సినిమా సూపర్ హిట్ అయ్యేది



టాలీవుడ్ ఇండస్ట్రీలో దర్శకుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో జయంత్ సి. పరాన్జీ ఒకరు. ఈయన తన కెరీర్లో ఎన్నో రీమేక్ మరియు కొత్త కథలతో రూపొందిన సినిమాలకు దర్శకత్వం వహించి విజయాలను సొంతం చేసుకున్నాడు.ఒకానొక సమయంలో ఈయన రీమేక్ సినిమాలకు దర్శకత్వం వహించనని కూడా చెప్పాడు. కానీ ఆ తర్వాత ఓ రీమేక్ సినిమాకు దర్శకత్వం వహించి చేదు అనుభవాన్ని మిగిల్చుకున్నాడు.పవన్ కళ్యాణ్ హీరోగా త్రిష, కృతి కర్బంద హీరోయిన్లుగా రూపొందిన తీన్‌మార్ మూవీని హిందీ ఫిలిం అయిన లవ్ ఆజ్ కల్ చిత్రానికి రీమేక్గా రూపొందించాడు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర ఫ్లాప్పు సొంతం చేసుకుంది. తాజాగా ఈ దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అందులో భాగంగా తీన్‌మార్ సినిమా లవ్ ఆజ్ కల్ అనే హిందీ సినిమాకు రీమేక్గా రూపొందించాం. అలా రెడీ అయిన తర్వాత దానిని తెలుగు నేటివిటీకి తగ్గట్లు అనేక మార్పులు, చేర్పులు చేయాల్సింది, కానీ అలా మేమేమి చేయకుండా రూపొందించాం. ఆ సినిమా ప్రేక్షకులకు పెద్దగా నచ్చలేదు. అదే నేను లవ్ ఆజ్ కల్ సినిమాను పవన్ కళ్యాణ్ తో చేయాలనుకున్న తర్వాత అందుకు తగినట్లు మార్పులు, చేర్పులు చేసుకున్నట్లయితే ప్రేక్షకులను బాగా ఆకట్టుకునేదేమో అని చెప్పుకొచ్చాడు. ఈ సినిమాలో పవన్ రెండు పాత్రల్లో నటించాడు. బండ్ల గణేష్ నిర్మించిన ఈ సినిమాకు మణిశర్మ సంగీతం అందించాడు.

## ఆ మూమెంట్ కోసం నేను ఎదురుచూస్తున్నాను



టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ పెళ్లి గురించి గత కొంత కాలంగా ఎన్నో వార్తలు వస్తూనే ఉన్నాయి. అనుష్క నుండి కృతి సనన్ వరకు ఎంతో మంది హీరోయిన్ల పేర్లు వినిపించినా.. ప్రభాస్ మాత్రం ఎప్పుడూ తన నవ్వు తోనే సమాధానం దాటవేస్తూ వచ్చారు. కానీ తొలిసారిగా ఆయన తన మనసులోని అసలు కోరికను బయటపెట్టి ఫ్యాన్స్‌కు పెద్ద సర్ప్రైజ్ ఇచ్చారు. రీసెంట్‌గా విడుదలైన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా మంచి విజయాన్ని అందుకోవడంతో, ఆ మూవీ టీమ్‌తో ప్రభాస్ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఇంటర్వ్యూలో హీరోయిన్ మానస వారణాసి చమత్కారంగా 'ప్రేమపై మీ అభిప్రాయం ఏంటి డార్లింగ్?' అని అడిగేసరికి ప్రభాస్ కాసేపు సిగ్గుపడ్డారు. 'ఇది నీ పర్సనల్ క్వశ్చన్ కదా' అంటూనే, ఎవరూ ఊహించని సమాధానం ఇచ్చారు. "నిజం చెప్పాలంటే నాకు కూడా ప్రేమలో పడాలని ఉంది. ఆ అద్భుతమైన ఫీలింగ్‌ను అనుభవించాలని ఉంది. ఆ మూమెంట్ కోసం నేను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నాను " అని ప్రభాస్ చెప్పారు. ఈ మాట వినగానే అటు ఇంటర్వ్యూ చేస్తున్న టీమ్, ఇటు సోషల్ మీడియాలో నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఇప్పటి వరకు పెళ్లి అంటే తప్పించుకునే ప్రభాస్, ఇప్పుడు ప్రేమించాలని ఉంది అని చెప్పడం వెనుక ఏదైనా బలమైన సంకేతం ఉందా అని చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం ప్రభాస్ వయస్సు 46 ఏళ్లు. ఆయన వయసు హీరోలంతా పెళ్లిళ్లు చేసుకుని సెటిల్ అయిపోయినా, ప్రభాస్ మాత్రం బాక్సాఫీస్ రికార్డులను వేటాడటంలోనే బిజీగా ఉన్నారు. అయితే తాజా కామెంట్స్ చూస్తుంటే, డార్లింగ్ త్వరలోనే తన జీవితంలోకి ఒక కొత్త వ్యక్తిని ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది.

# ఇండస్ట్రీకి రాకముందు స్రవంతి..



ప్రస్తుతం తెలుగులో యాంకర్ గా మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో స్రవంతి చొక్కారపు ఒకరు. ఈమె కొంతకాలం క్రితం తెలుగు బిగ్ బాస్ షోలోకి ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపును సంపాదించుకుంది.ఆ తర్వాత స్రవంతికి వరుస పెట్టి టీవీ షోలకు, సినిమా ఈవెంట్లకు యాంకరింగ్ చేసే అవకాశం దక్కింది. దానితో ఈమెకు ఒక్కసారిగా క్రేజ్ వచ్చింది. తాజాగా ఈ బ్యూటీ సుహాస్, శివానీ నాగారం జంటగా రూపొందిన హే బల్‌వంత్ అనే చిత్రంలో ఓ కీలకమైన పాత్రలో నటించింది. ఈ సినిమాను ఈరోజు అనగా ఫిబ్రవరి 20వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ సినిమా కోసం ఈ నటి పెద్ద ఎత్తున ప్రచారాలను నిర్వహిస్తూ వచ్చింది. ఆ ప్రచారాలలో ఈమె తనకు చాలా సంవత్సరాల క్రితమే హీరోయిన్గా అవకాశం వచ్చిందని, అంతా ఓకే అయ్యిందని, చెన్నైలో అడ్వాన్స్ కూడా ఇస్తానన్నారని, కానీ అదే సమయంలో తనకు పెళ్లయిందని చెప్పడంతో వారు ఆ తర్వాత తనను సంప్రదించలేదని తెలిపింది. ఇన్నాళ్లకు తనకు హే బల్‌వంత్ మూవీలో అవకాశం వచ్చిందని, దీనితో తనను తాను ప్రూవ్ చేసుకుంటానని చెప్పింది. ఇక తాజాగా ఈమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలను తెలియజేసింది. తాజాగా స్రవంతి మాట్లాడుతూ... తాను ఇండస్ట్రీలోకి రాకముందు ఒక డైమండ్ స్టోర్లో పనిచేసేదాన్నని, అది చాలా కష్టంగా ఉండేదని, షాప్ లో ఉన్నంతసేపు నిల్చొనే ఉండాలని, అది ఎంతో బాధను కలిగించేదని, కానీ జీవితంలో ఎదగడం కోసం ఎన్నో కష్టాలను అనుభవించానని, ఇక ఆ సమయంలో జీతం తక్కువగానే వచ్చిన ఇన్సెంటివ్స్ మాత్రం బాగా వచ్చేవి, దానితో తన జీవితం గడిచిందని స్రవంతి చెప్పుకొచ్చింది.



# అదెలా సాధ్యం...

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లుగా కొనసాగాలంటే ఫిట్నెస్ అనేది చాలా ముఖ్యమైనది. అద్భుతమైన నటన ఉన్నా కూడా సరైన ఫిట్నెస్ లేనట్లయితే వారికి అవకాశాలు తగ్గే ఛాన్స్ ఉంటుంది.దానితో హీరోయిన్లు తమ బరువును కంట్రోల్లో ఉంచుకోవడం కోసం, ఫిట్ గా ఉండడం కోసం అనేక కసరత్తులు చేస్తారు, అలాగే ఫుడ్ తినే విషయంలో కూడా ఎన్నో నియమ నిబంధనలను పాటిస్తూ ఉంటారు. ఎక్కువ శాతం హీరోయిన్లు ఫ్యాట్ ఫుడ్ కు చాలా దూరంగా ఉంటారు.మరి ముఖ్యంగా కార్బోహైడ్రేట్స్ ఉన్న వంటకాలను దూరం పెడతారు. కానీ ఓ ముద్దుగుమ్మ మాత్రం కార్బోహైడ్రేట్స్ ఉన్న ఫుడ్ ను ఇష్టంగా తింటుందట, కానీ ఆమె ఇప్పటికీ ఎంతో ఫిట్ గా ఉంటూ స్టార్ హీరోయిన్లకు పోటీ ఇస్తుంది. ఆ నటి ఎవరు అనుకుంటున్నారా..? ఆమె మరెవరో కాదు.. రెజీనా కాసాండ్రా. శివ మనసులో శృతి  సినిమాతో వెండితెరకు పరిచయం అయిన ఈ చిన్నది చాలా తక్కువ కాలంలోనే మంచి గుర్తింపును దక్కించుకుంది. ప్రస్తుతం కూడా ఈమె మంచి దశలోనే కెరీర్ను ముందుకు సాగిస్తుంది. తాజాగా ఈమె తన ఫుడ్ డైట్ గురించి క్లియర్గా తెలియజేసింది. తనకు సౌత్ వంటకాలు అంటే చాలా ఇష్టం అని, అందులో ముఖ్యంగా రైస్ లేకుంటే భోజనం సంతృప్తి కాదు అని తెలియజేసింది. నేను పక్కా రైస్ లవర్ ని, రోజులో కనీసం కొద్దిపాటి అన్నం అయినా తినాల్సిందే. పప్పు అన్నం, రసం అన్నం, ఇలా ఏదో ఒక రకంగా రోజు నేను తీసుకునే ఆహారంలో రైస్ కచ్చితంగా ఉంటుంది. అది లేకపోతే నా భోజనం అసంతృప్తిగా అనిపిస్తుంది అని చెప్పింది. రైస్ ఎక్కువగా తీసుకున్నప్పటికీ అందుకు తగిన వ్యాయామాలు చేసి మళ్లీ ఫిట్గా ఉంటాను అని రెజీనా చెప్పుకొచ్చింది.



# ధనుష్‌తో అలా చేయాలని కోరికగా ఉంది

టాలీవుడ్ సెన్సేషన్ మృణాల్ ఠాకూర్, కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది.వీరిద్దరూ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నారనే వార్తలు వైరల్ అవ్వడంతో అభిమానుల్లో రకరకాల అనుమానాలు మొదలయ్యాయి. అయితే, ఈ వార్తలపై మృణాల్ ఇప్పటికే స్పందించి క్లారిటీ ఇచ్చినప్పటికీ పుకార్లకు చెక్ పడటం లేదు. వీరిద్దరికి సంబంధించిన ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూనే ఉంది. అంతేకాకుండా.. వారు పలు ఈవెంట్లలో సన్నిహితంగా కనిపించడంపై మళ్ళీ చర్చలు మొదలయ్యాయి. అసలు కలిసి ఒక్క సినిమా కూడా చేయని వీరిద్దరి మధ్య ఇంతటి స్నేహం ఎలా కుదిరిందనే ప్రశ్నలు నెటిజన్ల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ?దొక పెద్ద మిస్టరీగా మారింది. ఈక్రమంలో.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్, ధనుష్‌తో తనకున్న అనుబంధంపై ఆసక్తికర విషయాలను పంచుకుంది."ధనుష్ సార్ తన సినిమా 'తేరే ఇష్క్ మే' షూటింగ్‌లో బిజీగా ఉన్నప్పుడు, నేను ఆయనను 'సన్ ఆఫ్ సర్దార్-2' స్పెషల్ స్క్రీనింగ్ కోసం ఆహ్వానించాను. ఆయన వస్తారని నేను అస్సలు అనుకోలేదు, కానీ ఆయన రావడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని మృణాల్ పేర్కొంది. ధనుష్ వంటి పెద్ద స్టార్ తన ఆహ్వానాన్ని మన్నించి రావడం పట్ల ఆమె తన కృతజ్ఞతను చాటుకుంది. ధనుష్‌పై తనకున్న అభిమానాన్ని మృణాల్ ఎంతో గొప్పగా వివరించింది. "ధనుష్ సార్ ఒక నటుడు మాత్రమే కాదు, ఆయన ఒక అద్భుతమైన సంస్థ . ఆయన గొప్ప గాయకుడు, డ్యాన్సర్, గీత రచయిత, దర్శకుడు కూడా. ఆయనలోని బహుముఖ ప్రజ్ఞను చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. ధనుష్ సర్‌తో కలిసి పనిచేయాలని నాకు కోరికగా ఉంది" అని చెప్పింది.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,